నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 14, జూన్ 2023 | 16 పేజీలు


## ట్రిబుల్ ఆర్ రైతులకు

# సంకెళ్ళు

భువనగిరి, ప్రభాతవార్త : రాయగిరి రీజినల్ రింగ్ రోడ్డు కింద భూములు కోల్పోతున్న బాధతో న్యాయం కోరుతూ కలెక్టరేట్ ముందు గత నెల 30వ తేదీన నిరసనకు దిగి మంత్రి జగదీష్‌రెడ్డి కారును అడ్డుకున్న ట్రిబుల్ ఆర్ రైతులపై కేసులు పెట్టి జైలు పాలు చేసిన పోలీసులు మంగళవారం సంకెళ్ళతో నల్లగొండ జైలు నుండి తీసుకువచ్చి భువనగిరి కోర్టులో హాజరు పరిచారు. ట్రిబుల్ ఆర్ నిర్వాసిత నలుగురు రైతులను సంకెళ్ళు వేసి పోలీసులు భువనగిరి కోర్టులో హాజరు పరచడాన్ని చూసిన కుటుంబ సభ్యులు రాయగిరి గ్రామ రైతులు రైతు సంఘాల నాయకులు ఆగ్రహావేశాలకు లోనయ్యారు. ప్రభుత్వం, పోలీసుల తీరుపై విమర్శలు చేసి శాపనార్థాలు పెట్టారు. ఆరుగురు రైతులు తంగేళ్ళపల్లి రవికుమార్, గూడూరు నారాయణరెడ్డి, పల్లెర్ల యాదగిరి, గడ్డమీది మల్లేష్, అవిశెట్టి నిఖిల్, మల్లెబోయిన బాలులపై పోలీసులు నాన్‌బెయిలబుల్ కేసులు పెట్టారు.

- బేడీలతో కోర్టుకు తీసుకువచ్చిన పోలీసులు
- ఆగ్రహం వ్యక్తం చేసిన రైతాంగం
- ఖండించిన కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి,



2 లో..

## తీరనున్న సుద్దాల గ్రామ ప్రజలు

# చిరకాల సమస్య

రేపు మంత్రి ఎర్రబెల్లి చేతుల మీదుగా బ్రిడ్జి ప్రారంభోత్సవం



వివరాలు 2 లో..

# జాడ లేని చినుకు



- ముందుకు సాగని వ్యవసాయ పనులు
- విత్తనాలు సిద్ధం చేసుకున్న రైతులు
- సాగు ప్రణాళికను సిద్ధం చేసిన అధికారులు
- వర్షాలు కురవాలని వరుణ దేవుడికి వేడుకోలు

ప్రభాతవార్త, సూర్యాపేట : మృగశిర కార్తె సైతం ప్రస్తుతం రోహిణి కార్తెను తలపిస్తుంది. ఈ నెల 8న మృగశిర కార్తె ప్రవేశించిన సంగతి తెలిసిందే. గత ఐదు రోజులుగా నమోదైన ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే ఎండ తీవ్రత అదిరిపోతుంది. మృగశిర కార్తెలో సైతం ఎండ తీవ్రత ఉండడం, వేడి గాలులు వీచడంతో జనం ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది. వర్షాలు కురకవపోవడంతో వ్యవసాయ పనులు ముందుకు సాగడం లేదు. మెట్ట, మాగాణి పంటల సాగుకు విత్తనాలు సిద్ధం చేసి పెట్టుకున్నారు. చినుకు జాడ లేక సాగు పనులు ముందుకు వెళ్లడం లేదు. ప్రభుత్వం మాత్రం ముందస్తు వానాకాలం పంటలు సాగు చేయాలని నిర్ణయించింది. ఒక నెల ముందుకు జరిపి వానాకాలం పంటలు సాగు చేయాలని ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశించిన సంగతి తెలిసిందే. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 3న రైతు దినోత్సవాన్ని

వివరాలు 2 లో..

# త్రిబుల్ ఆర్ రైతులకు సంకెళ్ళు

మొదటి పేజీ తరువాయి

తంగళ్ళపల్లి రవికుమార్, గూడూరు నారాయణరెడ్డి ఇద్దరు పరారులో ఉన్నట్లు చూపి నలుగురిని మొదటగా భువనగిరి జైలుకు తరలించాలరు. ఈ నేపథ్యంలో వారికి రాజకీయ నాయకుల పరామర్శ తాకిడి అధిక మవ్వడంతో భువనగిరి జైలు నుండి నల్గొండ జైలుకు మార్చారు. నాన్‌బెయిలబుల్ కేసులు పెట్టడాన్ని సవాల్ చేస్తూ రైతులు కోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. రైతుల 14 రోజుల రిమాండ్ కూడా ముగియడంతో రైతులకు బేడీలు వేసి భువనగిరి కోర్టులో హాజరు పరిచారు. అప్పటికే రైతులకు బెల్ మంజూరైన నేపథ్యంలో వారిని భువనగిరి కోర్టు నుండి తిరిగి నల్గొండ జైలుకు తరలించి బెయిల్‌పై విడుదల చేయనున్నట్లు పోలీసులు తెలిపారు.

**భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి తీవ్ర ఖండన**

న్యాయం కోసం పోరాటం చేస్తున్న రైతుల చేతులకు పోలీసులు బేడీలు వేయడాన్ని భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. రైతలు చేతులకు సంకెళ్ళను చూసి తన గుండె బరువెక్కిందని, సీఎం కేసిఆర్ ప్రభుత్వానికి ఇది న్యాయం కాదని అన్నారు. కేసిఆర్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని, దేశానికే అన్నం పెట్టే రైతన్నలకు బేడీలు వేశారని, రానున్న కాలమే ఈ దుర్మార్గపు ప్రభుత్వానికి సమాధానం చెబుతుందని హెచ్చరించారు. భూసేకరణ పేరుతో బలహీన వర్గాల ప్రజల భూములను బలవంతంగా లాక్కోవడం వాటి పక్కనే ప్రభుత్వ భూములు ఉన్న కూడా వాటిని పట్టించుకోవడం రియల్‌ఎస్టేట్ దందా వ్యాపారులకు మాత్రం అప్పనంగా కట్టబెడుతూ మంత్రులు, ఎమ్మెల్యేలు దోచుకుంటున్నారని కోమటిరెడ్డి ఆరోపించారు. ఎకరా రెండు ఎకరాలు ఉన్న రైతులను తరతరాల నుండి వారికి వస్తున్న భూములను లాక్కోవడంతో తీవ్ర బాధకు గురైన రైతులు శాంతియుతంగా ధరాన్న చేస్తున్న వారిపై పోలీసులు



అక్రమంగా అరెస్టు చేసి జైలుకు తరలించడం బాధాకరమైన సంఘటనన అని అన్నారు. నల్లగొండ నుండి భువనగిరి జైలుకు తరలించే క్రమంలో రైతుల చేతులకు బేడీలు వేసి తీసుకురావడం అత్యంత ఘోరమైన చర్య అని ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి జగదీశ్వర్‌రెడ్డి స్థానిక ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డిల ఒత్తిళ్ళతో కేసులు పెట్టిన పోలీసులు అదికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**బిజేపీ నాయకులు గూడూరు నారాయణరెడ్డి ఖండన**

నల్గొండ జైలు నుండి భువనగిరి కోర్టుకు రైతులను తీసుకువచ్చే క్రమంలో బేడీలు వేసి హాజరుపరచడాన్ని బిజేపీ రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి తీవ్రంగా ఖండించారు. రైతులను ఉగ్రవాదులు, తీవ్రవాదాలు నేరస్తులను తీసుకువచ్చినట్లుగా సంకెళ్ళు వేసి పోలీసులు తీసుకురావడం పట్ల రైతులు వారి కుటుంబసభ్యులు తీవ్ర ఆవేదనకు గురయ్యారని అన్నారు. కేసిఆర్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. రైతుల పట్ల పోలీసులు ప్రవర్తించిన తీరును ఆయన ఖండించారు. రైతు సంఘుల నాయకులు రైతులకు బేడీలు వేయడాన్ని ఖండించారు.

# జాడ లేని చినుకు

మొదటి పేజీ తరువాయి

నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ముందస్తు వానాకాలం పంట సాగులో భాగంగా విత్తనాలు కూడా చల్లిన సంగతి తెలిసిందే. వర్షాలు మాత్రం వెనక పట్టు పట్టడంతో రైతులు పాలుపోని స్థితిలో ఉండిపోయారు. అకాల వర్షాలు, వడగండ్లు, ఈదురుగాలులకు ప్రతి సంవత్సరం యాసంగి పంట దెబ్బతిని రైతులు నష్టపోతున్నారు. అందుకే ప్రభుత్వం నెల రోజులు ముందుగా వ్యవసాయ పనులు ప్రారంభించాలని ఆదేశించింది. వర్షాలు జాడ లేకపోవడంతో రైతులు వరుణ దేవుడిని వేడుకుంటున్నారు. మరో వారం రోజులు ఇదే పరిస్థితి కొనసాగితే వర్షాలు కురవాలని రైతులు గ్రామాల్లో వరుణ దేవుడికి పూజలు చేయనున్నారు. వానాకాలం సాగుకు సంబంధించి ఇంత వరకు రైతులు దుక్కులు దున్నలేదు. ప్రతి ఏటా ఈ పాటికి రెండు సార్లు దుక్కులు దున్ని జీలుగు విత్తనాలు చల్లేవారు. భూమి సారవంతాన్ని పెంచేందుకు రైతులు జీలుగు విత్తనాలను వ్యవసాయంలో వినియోగిస్తారు. నేటి వరకు జీలుగు విత్తనాలు చల్లకుండా ఇళ్ల వద్దనే ఉంచారు. వ్యవసాయ పనుల్లో నిమగ్నం కావాల్సిన రైతులు చేతులు దగ్గర పెట్టుకుని కూర్చున్నారు. సాగర్ ప్రాజెక్టు నుండి నీరు విడుదల చేసేందుకు కూడా అవకాశం లేదు. ప్రాజెక్టులో సరిపడా నీరు లేనందున ఎడమ కాలువకు ప్రస్తుతం నీరు విడుదల చేయలేదు. వ్యవసాయ బావుల్లో నీటి మట్టం అడుగంటింది. భూగర్భ జలాలు తగ్గడంతో బోర్లలో కూడా నీటి మట్టం తగ్గి రైతులు వానాకాలం వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టేందుకు ముందుకు రావడం లేదు. తొందరపడి విత్తనాలు చల్లితే ఎండ తీవ్రతకు రైతులు నష్టపోయే ప్రమాదం ఉంది. ఇప్పటికే రైతులు వ్యవసాయ భూములకు మట్టి, పెంట తరలించి భూసారవంతాన్ని పెంచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నారు. వానాకాలం సాగు మాత్రం ప్రారంభించలేదు. ప్రభుత్వం సబ్సిడీపై విత్తనాలు ఇవ్వకపోయినా రైతులు బయట మార్కెట్‌లో మేలు రకం విత్తనాలు కొనుగోలు చేసుకుని వర్షాల కోసం ఎదురు చూస్తున్నారు. ఈ ఏడాది సాధారణ వర్షపాతం నమోదవుతుందని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించడంతో పరిస్థితులను గమనిస్తున్న రైతులు ఆందోళన చెందుతున్నారు. అదునులో వర్షాలు కురవకపోతే తమ పరిస్థితి ఏమిటని వాపోతున్నారు. మెట్ట పంటలైన కంది, పెసర, వేరుశెనగ, పత్తి, మొక జొన్న తదితర పంటల సాగు కూడా నేటికీ ప్రారంభం కాలేదు. వర్షాలు రావడం ఆలస్యమైతే రైతులు ఈ ఏడాది మెట్ట పంటల సాగుపై ఆశలు వదులుకోవాల్సిందే. అదునులో మెట్ట పంటలు సాగు చేయకపోతే ఆశించిన పంట దిగుబడి రాదు. దీంతో రైతులు నష్టపోనున్నారు. విత్తనాలు కూడా రైతులు కొనుగోలు చేసుకుని సాగుకు సిద్ధంగా ఉన్నారు. యాసంగిలో వరి అధిక దిగుబడి సాధించినప్పటికీ అకాల వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ వానాకాలంలో అదునులో వర్షాలు కురవకపోతే పంటల సాగు ఆలస్యమవుతుంది. ఈ క్రమంలోనే యాసంగి పంట సాగు కూడా జాప్యం జరిగే అవకాశం ఉంది. తిరిగి రైతులు యాసంగిలో అకాల వర్షాలకు నష్టపోయే ప్రమాదం ఉంది. ఇదిలా ఉండగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం వానాకాలం సాగు ప్రణాళికను సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా సిద్ధం చేశారు. ఎన్ని ఎకరాల్లో ఏ ఏ పంటలు సాగు చేయాలో నిర్ణయించారు. ముందుగా ప్రణాళికను సిద్ధం చేసి అందుకు అనుగుణంగా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచారు. వరి, కంది, పెసర, మొక్కజొన్న, వేరుశెనగ, పత్తి, చెరుకు, ఆయిల్‌ఫామ్, మిర్చి, పండ్లు, కూరగాయలు ఇతర పంటల సాగుకు ప్రణాళిక సిద్ధం చేశారు. వ్యవసాయశాఖ అధికారులు అందుకు అనుగుణంగా వానాకాలంలో జిల్లా వ్యాప్తంగా 6,32,280 హెక్టార్లలో పంటల సాగు లక్ష్యంగా నిర్ణయించారు. గత సంవత్సరం 6,15,965 హెక్టార్లలో పంటలు సాగు చేయగా ఈసారి అదనంగా 16,315 హెక్టార్లలో పంటల సాగు చేయనున్నారు. పెరిగిన హెక్టార్లకు అనుగుణంగా యూరియా, కాంప్లెక్స్ ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచారు. పెట్టుబడికి అవసరం ఉన్నందున వానాకాలం రైతుబంధు పథకం కింద పైకం కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం వెంటనే రైతుబంధు పైకాన్ని ఖాతాల్లో జమ చేయాలని రైతులు కోరుతున్నారు. ఏది ఏమైనప్పటికీ వరుణ దేవుడు కరుణిస్తే తప్ప వానాకాలం వ్యవసాయ పనులు ముందుకు సాగే పరిస్థితులు కనిపించడం లేదు.

# గేదెల దొంగల అరెస్ట్

– రూ.3.5 లక్షలు, 4 గేదెల స్వాధీనం

**హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 13 ప్రభాతవార్త :** సూర్యపేట జిల్లా మఠంపల్లి మండలంలోని పలు గ్రామాలలో గేదెలు దొంగతనం చేసిన నలుగురు దొంగలను పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం హుజూర్‌నగర్ పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో సిఐ రామలింగారెడ్డి విలేకరులసమావేశంలో తెలిపిన వివరాలు ఇలా ఉనా న్నయి... పదిరోజుల క్రితం మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన అమరబోయి మట్టపల్లి తనకు చెందిన 4 గేదెలు కనిపించడం లేదని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దాని ఆదారంగా విచారణ చేపట్టామన్నారు. కాగా దాచేపల్లికి చెందిన చాట్ల శరత్, గోనె రామారావు, మల్లా నాగరాజు, పాలకీడుకు చెందిన మాలమంతి మోహన్‌రావు, ఒంగోలుకు చెందిన పత్రి శ్రీకాంత్, లంకెనల్ల నాగేంద్రబాబు, షేక్ బాలాజీ, గోనె సైదారావు (చివరి నలుగురు పరారీలో ఉన్నారు.) 8మంది నిందితులు మూడు వాహనాలను ఉపయోగించి మట్టపల్లి శివారులో గేదెలు ఎక్కించుకొని పొరుగున ఉన్న ఆం ధ్రప్రదేశ్‌లో అమ్ముకున్నారనితెలిపారు. వీటితోపాటు మఠంపలి ్ల మండలంలోని వేరే గ్రామాలు, పాలకీడు, హుజూర్‌నగర్, మేళ్ళచెరువు మండలల్లోని వివిధ గ్రామాలలో 60 గేదెలను కూడా తీసుకెళ్లి అమ్ముకున్నారని ఒప్పుకున్నట్లు వెల్లడించారు. నలుగురునిందితుల నుండి రూ.3,50,000ల నగదు, నాలుగు గేదెలు స్వాధీనం చేసుకొని నిందితులను మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచామని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్‌ఐ వెంకటరెడ్డి, మఠంపల్లి ఎస్‌ఐ, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.



## తీరనున్న సుద్దాల గ్రామ ప్రజలు

# చిరకాల సమస్య

–రేపు మంత్రి ఎర్రబెల్లి చేతుల మీదుగా బ్రిడ్జి ప్రారంభోత్సవం



**గుండాల ప్రభాతవార్త:** దశాబ్దాల తరబడి నుంచి గుండాల మండలం సుద్దాల గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న చిరకాల సమస్య ఎట్టకేలకు తీరిపోతుంది. రేపు పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేతుల మీదుగా సుమారుగా 15 కోట్ల నిధులతో నిర్మించిన సుద్దాల పల్లెపహాడ్ గ్రామాల ప్రవహిస్తున్న బిక్కేరు వాగుపై నిర్మించిన బ్రిడ్జిని




ప్రారంభించనున్నారు. ఎంతోమంది నేతలు ఇలా వస్తూ, అలా పోతున్నారా తప్ప సుద్దాల పరిసర గ్రామాలైన పల్లెపాడు, పారుపల్లి, బ్రాహ్మణపల్లి, అనంతారం, వెల్మజాల తదితర గ్రామాల ప్రజలు దశాబ్ద కాలం నుంచి ఎదురుగుకుంటున్న బ్రిడ్జి సమ్యలు పరిష్కరించాలని అనేకమార్లు ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్న ఫలితాలు లేకపోయింది. సుద్దాల పరిసర గ్రామాల ప్రజలు పారుపల్లి, పల్లెపాడు గ్రామాలకు వెళ్లాలంటే గుండాల వయా మోత్కూరు మీదిగా ఖపురాయిపల్లి గ్రామం నుంచి వెళ్లాల్సిన దుస్థితి ఉండేది. గత ఎన్నికలకు ముందు సుద్దాల పరిసర గ్రామాల ప్రజలు స్థానిక ఎమ్మెల్యే సునీత మహేందర్‌రెడ్డికి తమ సమస్యను పరిష్కరించాలని విన్నపించగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే అందుకు అవసరమైన నిధులను ప్రత్యేక చొరవ తీసుకొని సుమారుగా 15 కోట్ల నిధులను మంజూరు చేశారు. ఇటీవల బ్రిడ్జి నిర్మాణం పూర్తి కావడంతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో కలిసి ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి రేపు ప్రారంభించనున్నారు. ఎన్నో దశాబ్దాల నుంచి ఎదుర్కొంటున్న సమస్య తీరిపోతుండడంతో బ్రిడ్జి ప్రారంభత్సోవానికి వస్తున్న ప్రజాప్రతినిధులకు ఘన స్వాగతం పలికేందుకు పార్టీల తారతమ్యం లేకుండా పరిసర గ్రామాల ప్రజానీకం సన్నద్ధమవుతున్నారు.



# మహిళా సంక్షేమానికి పాటుపడిన ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్

*కోదాడ రూరల్, జూన్ 13 ప్రభాతవార్త*

మహిళా సంక్షేమానికి పాటుపడిన ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ అని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆర్ఎస్వి ఫంక్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మహిళా సంక్షేమ దినోత్సవాన్ని ప్రభుత్వం తరపున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ కనీవిని ఎరుగని రీతిలో తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసిఆర్ నేతృత్వంలో మహిళా సంక్షేమ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. గత పాలకులు మహిళలను వంటింటికే పరిమితం చేయగా ప్రస్తుతం సీఎం కేసిఆర్ నేతృత్వంలో అన్ని రంగాల్లో మహిళలు పురుషులతో పాటు సమానంగా రాణించడం జరుగుతుందన్నారు. సీఎం కెసిఆర్ మహిళల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని ఆయన గుర్తు చేశారు. ఆడబిడ్డ పెళ్లికి సహాయం, పుట్టిన బిడ్డను ఇంటి చేర్చే వరకు దేశంలో మహిళలకు ఎక్కడా లేని విధంగా



తెలంగాణలో పథకాలు అమలవుతున్నాయన్నారు. మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏది లేదని, నేల మీద నుండి అంతరిక్షంలోకి వెళ్లే దాక మహిళలదే ఆధిపత్యం నడుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపరుస్తూ దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను బిఆర్ఎస్ ప్రభుత్వం అందజేస్తుందన్నారు. మహిళలను ఇబ్బందిపెడితే ఉపేక్షించేది లేదని, ఎంతటి వారిపైనైనా కఠిన చర్యలు తీసుకునేలా సీఎం కెసిఆర్ ప్రత్యేక చట్టాలను తీసుకువచ్చారని, మహిళా సంక్షేమానికి సీఎం కెసిఆర్ పెద్దపీట వేశారన్నారు. అనంతరం మహిళా ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, ఉత్తమ మహిళలను ఘనంగా సన్మానించారు. గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చింతా కవితారెడ్డి, డాక్టర్ ప్రమీల శ్రీపతిరెడ్డి, శ్రీదేవి, కౌన్సిలర్లు కల్లూరి పద్మజ, మేదర లలిత, సీడీపీవోలు, సూపర్వైజర్లు, ఏపీఎంలు, మహిళా నాయకురాలు నెమ్మాది దేవమణి, రోజారమణి, పిట్టల భాగ్యమ్మ, సత్యవతి, పార్వతి, సర్పంచ్లు లీలావతి, బుజ్జి, అధికారులు, సర్పంచ్లు, ఎంపిటిసిలు, సొసైటీ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, అన్ని స్థాయిల అధికారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వీస్ పర్సన్స్‌ను నియమించాలి

*అనంతగిరి, జూన్ 13 ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలల్లో వెంటనే సర్వీస్ పర్సన్స్‌ను నియమించాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పానుగోటి కోటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 12 నుండి పాఠశాలలు పునఃప్రారంభం అయిన నేపథ్యంలో పాఠశాలల్లో స్కావెంజర్స్, సర్వీస్ పర్సన్స్ లేక బాత్‌రూమ్‌లు శుభ్రం చేసే వారు లేక కంపు కొడుతున్నాయన్నారు. విపరీతమైన ఎండలు దానికి తగ్గట్టుగానే మూత్రశాలలు దుర్గంధభరితంగా ఉన్నాయన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు భరించ లేని పరిస్థితి నెలకొందన్నారు. తరగతి గదులు శుభ్రం చేసే వారు లేక సుమారు రెండు నెలల తరువాత తెరుచుకున్న పాఠశాలల్లో దుమ్ము, ధూళితో నిండుకుని ఉండి విద్యార్థులు అనారోగ్యానికి గురయ్యే పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పాఠశాలల్లో తక్షణమే స్కావెంజర్లను నియమించాలని విజ్ఞప్తి చేశారు.

# ఏపీఎం లక్ష్మికి సన్మానం

*అనంతగిరి, జూన్ 13 ప్రభాతవార్త*



ఏపీఎం లక్ష్మి మండలంలో మహిళా సాధికారత కోసం చేసిన సేవలకు గాను ఉత్తమ మహిళా ఉద్యోగిగా కలెక్టర్ అందజేసిన ప్రశంసా పత్రాన్ని మంగళ వారం కోదాడలో నిర్వహించిన మహిళా సంక్షేమ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అందజేశారు. వెలుగు కార్యాలయ సేవలకు గాను ప్రశంసా పత్రం లభించడం పట్ల పలువురు ప్రశంసించారు. ఇదే స్ఫూర్తితో మండలాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, మండలానికి చెందిన మహిళా ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు సీతారామచంద్రస్వామి అనుగ్రహం పొందాలి

*మునగాల, జూన్ 13 ప్రభాతవార్త*

గ్రామస్తులంతా సీతారామచంద్రస్వామి అనుగ్రహం పొందాలని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కలకోవ గ్రామంలో సీతారామ చంద్రస్వామి దేవాలయ పునర్నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిజిఎఫ్ నిధుల నుండి మంజూరు చేసిన రూ. 50 లక్షల వ్యయంతో చేపట్టిన దేవాలయ పునర్నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆలయాలకు మహర్దశ వచ్చిందన్నారు. సనాతన హిందూ ధర్మ పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి చేస్తున్నారన్నారు. తెలంగాణలోని ఆలయాల అభివృద్ధి, పునర్నిర్మాణం కోసం బిఆర్ఎస్ సర్కారు కృషి చేస్తుందన్నారు.



రాష్ట్రంలోని 4805 ఆలయాలకు ధూప, దీప నైవేద్యాల కోసం ప్రభుత్వం ప్రతి దేవాలయానికి రూ. 6 వేల చొప్పున గౌరవ వేతనం చెల్లిస్తుందన్నారు. దీనిలో రూ. 2 వేలు నిత్య పూజల కోసం, రూ. 4 వేలు అర్చకుల కోసం ప్రభుత్వం కేటాయిస్తుందన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత ఆలయాలకు పూర్వ వైభవం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు సుంకరి అజయ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, నల్లపాటి శ్రీనివాసరావు, కందిబండ సత్యనారాయణ, సర్పంచ్ కొంపెల్లి సుజాత వీరబాబు, ఎంపిటిసి గన్నా భవాని నర్సింహారావు, ఆలయ కమిటీ చైర్మన్ జూకూరి అంజయ్య, విజయలక్ష్మి, కొక్కు వీరయ్య, శోభ, నాయకులు నాగిరెడ్డి, గ్రామపంచాయితీ పాలకవర్గ సభ్యులు, ఈవో చలపతి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

*కోదాడ రూరల్, జూన్ 13 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 14న స్థానిక గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్లో నిర్వహించే వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోదాడ నియోజకవర్గ నోడల్ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. వైద్య ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన వైద్యాధికారులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ఇతర ఆరోగ్య సిబ్బందికి ప్రభుత్వం తరపున చీరెలు అందజేయనున్నట్లు తెలిపారు. ఆరోగ్య కార్యకర్తలకు బిపి మిషన్ల పంపిణీ ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాక ముందు వచ్చిన తరువాత ఆరోగ్య వ్యవస్థలో వచ్చిన మార్పులను ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు. నాడు నేడు అనే కార్యక్రమంలో భాగంగా ప్రజల్లోకి ఆరోగ్య పథకాలను తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు రంజిత్‌రెడ్డి, లక్ష్మీప్రసన్న, నాగరాజు, నవ్య, సుష్మ, జ్యోత్స్న, ధర్మతేజ, యాదగిరి, సాంబశివరావు, యాతాకుల మధుబాబు, వినోద్, సురేంద్ర, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అభయాంజనేయస్వామి దేవాలయంలో అన్నదానం

*కోదాడ టౌన్, జూన్ 13 ప్రభాతవార్త*



పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో కొలువై ఉన్న అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండే స్వామి వారికి పంచామృతాభిషేకాలు, ఆకుపూజ, పుష్పాలంకరణ వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు కన్నుల పండుగగా నిర్వహించారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు, అన్నదాతల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, కార్యదర్శి కోట తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, దాతలు ఒరుగంటి భానుప్రకాష్, మౌనిక, కొత్తూరు పూర్ణచందర్‌రావు, రాధా, గెల్లా సాయి, లక్ష్మీనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ, ఒరుగంటి కృష్ణమూర్తి, వీరేపల్లి రామారావు, పెద్ది శేషు, ఒరుగంటి కిట్టు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బడుగుల లింగయ్యయాదవ్ జన్మదిన వేడుకలు

*అనంతగిరి, జూన్ 13 ప్రభాతవార్త*

రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య జన్మదిన వేడుకలను మంగళవారం మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలో అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి లింగయ్యయాదవ్‌కు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుర్రా పెద్ద వెంకన్న, చిన్న వెంకన్న, వీరబోయిన వెంకటేశ్వర్లు, నలమాద సైదులు, నందిగామ శ్రీనివాస్, కొల్లు సుబ్బారావు, గురవయ్య, చిన్న భిక్షం, నాగమల్లేశ్వరరావు, వీరబాబు, గుండ్లపల్లి వెంకన్న, జకరయ్య, రామారావు, గద్దం వీరబాబు, గూడపూరి కోటయ్య, కనకయ్యలతో పాటు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలి

## ... బజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్

చింతపల్లి,13జూన్,(ప్రభాతవార్త):

గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని ,గోహత్యలు ఆపాలని, అక్రమ కబేళాలు మూసివేయాలని కోరుతూ బజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో, ఎంపిడివో,ఎస్ఐలకు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరూ గోమాతను రక్షించాలని, గౌరవించాలని, పూజించాలని గోమాత సౌభాగ్యమే మన దేశ సౌభాగ్యంగా భావించాలని అన్నారు. శ్రీకృష్ణుడు గోమాత రూపంలో కనిపించే ప్రత్యక్ష దైవం అని, గోసంరక్షణ బాధ్యతలు తీసుకున్నవారికి శుభప్రదం కలుగుతుందని అన్నారు. అటువంటి గోమాత సంరక్షణ ప్రజలు కర్తవ్యంగా భావించి, గోవులను పెంచాలని, గోహత్యలు జరుగకుండా చూడాలన్నారు. గోహత్యలు జరిగినచోట మానవులు అభివృద్ధి క్షీణిస్తుందన్నారు. గోమాత విశిష్టతను ప్రతి ఒక్కరూ తెలుసుకుని విరివిగా గోశాలలు ఏర్పాటు చేసి గోవులను పెంచాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో



బజరంగ్‌దళ్ అధ్యక్షుడు సోమరాజు ప్రదీప్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్ గజ్జ అభినవ్, గౌడుగు శ్రీనివాస్, విశ్వహిందూపరిషత్ నాయకులు చనమోను రాములు, కుకుడపు రామకృష్ణ, శివర్ల రమేష్, వెన్నం శేఖర్,మోర వెంకట రమణ, కొడిదాల శ్రీను, కుందేళ్ల శ్రీశైలం, గాదరి జంగయ్య, కొప్పుల మహేష్, వినోద్, కొప్పుల శివ, కొప్పుల మహేష్, సిద్దగోని సత్యనారాయణ, కుకుడపు రామకృష్ణ, హైదవనాయకులు పాల్గొన్నారు.

## నడిగూడెంలో బడిబాట

నడిగూడెం, జూన్ 13 (ప్రభాతవార్త)



మండల కేంద్రమైన నడిగూడెంలో బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలతో ప్రచారం చేపట్టారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. గత సంవత్సరం పదవ తరగతిలో సాధించిన ఫలితాలు, పాఠశాలలో కల్పించిన సౌకర్యాలు తదితర అంశాలతో కూడిన కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శోభన్‌బాబు, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, మిరాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ప్రకృతి వ్యవసాయం ప్రారంభించాలి

నడిగూడెం, జూన్ 13 (ప్రభాతవార్త)



వానాకాలం సీజన్‌లో రైతులంతా ప్రకృతి వ్యవసాయాన్ని ప్రారంభించాలని వ్యవసాయ సామాజిక కార్యకర్త మెలుగూరి గోపయ్య అన్నారు. మంగళవారం మండలంలోని వల్లాపురం గ్రామంలో రైతులతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రకృతి వ్యవసాయం సాగు చేపట్టాలన్నారు. ప్రకృతి వ్యవసాయ పితామహుడు డాక్టర్ సుభాష్ పాలేకర్ సహజసిద్ధ పద్ధతులను పాటించాలని కోరారు. నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యమన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

చండూరు,13జూన్,(ప్రభాతవార్త):



మండల పరిధిలోని పుల్లెంల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకు రాలు సీత బుచ్చమ్మ మరణించడంతో వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ పాల్వాయి స్రవంతి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా పదివేల రూపాయల ఆర్థిక సహాయం తమ పార్టీ నాయకుల ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మండల పార్టీ అధ్య క్షుడు గండు వెంకట్‌గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పన్నాల లింగయ్య యాదవ్, మంచుకొండ సంజయ్,కట్ట అంజయ్య, ఉన్నారు.

## ఫించన్ పెంపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నకిరేకల్, జూన్13, (ప్రభాతవార్త):



వికలాంగులకు ఫించన్ పెంపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని నోముల గ్రామ వికలాంగులు ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు కాసింఖాన్, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు గుండగోని జంగయ్య, నాయకులు కుంచం సోమయ్య, హాజీ హుసేన్, వికలాంగుల సంఘం అధ్యక్షులు కొప్పు వెంకన్న, సీనియర్ నాయకులు యల్లకంటి జానయ్య, బాధిని రాములు, భూపతి శ్రీను, ప్రేమ్ సాగర్, ఎస్.కె. షరీఫ్ పాల్గొన్నారు.

## ఆధార్ నమోదు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కోదాడ టౌన్, జూన్ 13 (ప్రభాతవార్త)

కోదాడ ఉప తపాలా కార్యాలయంలో పునఃప్రారంభించిన ఆధార్ నమోదు కేంద్రాన్ని స్థానిక, పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హుజూర్‌నగర్ పోస్టల్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ జి. సందీప్ కోరారు. మంగళవారం స్థానిక ఉప తపాలా కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రకటించిన ఆధార్ సవరణలో భాగంగా 10 సంవత్సరాలు నిండిన ప్రతి ఆధార్ కార్డును నవీకరించుకోవాలని సూచించారు. ఈ నమోదు కేంద్రంలో పేరు, పుట్టిన తేదీ, చిరునామా, మొబైల్ నెంబర్, వేలి ముద్రలు, ఫోటో మార్పులు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ సబ్ డివిజన్ పోస్టుమాస్టర్ రవి, తపాలా సిబ్బంది జి. లలిత, మెయిల్ ఓవర్సీస్ ఎంఎం మతీన్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట దయాకర్‌రెడ్డి మృతి బాధాకరం

కోదాడ రూరల్, జూన్ 13 (ప్రభాతవార్త)



కొత్తపేట దయాకర్‌రెడ్డి మృతి చాలా బాధాకరమని కోదాడ నియోజకవర్గ టిడిపి కోఆర్డినేటర్ ఒరుగంటి ప్రభాకర్ తెలిపారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి సీనియర్ నాయకులు కొల్లు నర్సయ్యతో కలిసి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపేట దయాకర్‌రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లాలో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి పార్టీకి ఎంతో సేవ చేశారన్నారు. ప్రజాదరణ పొందిన నాయకుడు మంచి మనసున్న నాయకుడిని కోల్పోవడం ఎప్పటికీ మరువలేమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బయ్యా నారాయణ, సాతులూరు గురవయ్య, గుండు నాగేశ్వరరావు, వివేకానంద్, నాగిరెడ్డి, వెంకటరెడ్డి, గౌని శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సభకు తరలండి

నడిగూడెం, జూన్ 13 (ప్రభాతవార్త)

ఈ నెల 15న ఖమ్మంలో జరిగే బిజెపి సభకు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలని జిల్లా బిజెపి వాణిజ్య సెల్ కన్వీనర్ వంగవీటి శ్రీనివాసరావు అన్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ముఖ్య అతిధిగా సభకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు మంగళవారం గ్రామాల్లో ప్రచారం నిర్వహించినట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో బిజెపికి ఆదరణ పెరుగుతుందని కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతున్నాయన్నారు. రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల్లో బిజెపి అధికారాన్ని హస్తగతం చేసుకుంటుందన్నారు. ఖమ్మంలో జరిగే బిజెపి సభ ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నందున పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## తహసీల్దార్ కార్యాలయానికి పోటెత్తిన దరఖాస్తుదారులు

కోదాడ రూరల్, జూన్ 13 (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బీసీ రుణాలకు దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన కుల, ఆదాయ ధృవపత్రాల కోసం ప్రజలు పెద్ద ఎత్తున కోదాడ తహసీల్దార్ కార్యాలయానికి తరలివస్తున్నారు. ఈ నెల 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉన్నందున కుల, ఆదాయ ధృవపత్రాల కోసం ప్రజలు మీ సేవా కేంద్రాల వద్ద బారులు తీరుతున్నారు. ధృవపత్రాల జారీకి మరింత ఆలస్యం అవుతున్నందున రుణాల దరఖాస్తు గడువును పెంచాలని పలువురు కోరుతున్నారు.

## విశ్రాంత ప్రధానోపాధ్యాయుడి మృతికి సంతాపం

నడిగూడెం, జూన్ 13 (ప్రభాతవార్త)



మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు గడ్డమీది మల్లయ్య మృతికి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు సంతాపం తెలిపారు. మంగళవారం మృతుడు పార్థీవదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంతాపం ప్రకటించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈవో టి. రంగారెడ్డి, విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు ఎండి ఖలీల్ అహ్మద్, కార్యదర్శి అంజయ్య, ఉపాధ్యక్షులు తూము వెంకటేశ్వరరావు, ప్రచార కార్యదర్శి గుండు అనంతరాములు, జిల్లా కౌన్సిలర్ రాంపల్లి వెంకటేశ్వర్లు, బాలాజీ, అప్పిరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత బస్‌పాస్‌ల పంపిణీ

చండూరు,13జూన్,(ప్రభాతవార్త):



చండూరు మున్సిపల్ కేంద్రం లో గల బస్టాండ్‌లో ఉచిత బస్‌పాస్‌ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నల్లగొండ డిపోకు చెందిన వెంకట్‌రెడ్డి మంగళవారం వికలాంగులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3వేల రూపాయల ఫించన్ పొందే అర్హులందరూ ఉచిత బస్‌పాస్ సౌకర్యాన్ని పొందాలన్నారు.

## ప్రపంచ బాలల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా లీగల్ అవేర్నెస్ ప్రోగ్రాం

*నకిరేకల్, జూన్ 13, ప్రభాతవార్త:*

ప్రపంచ బాలల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలో ఆర్అండ్బి బంగ్లా ఆవరణలో లీగల్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన సదస్సులో బాలలకు చదువులు అందించడం ద్వారానే చక్కని భవిష్యత్తు ఇవ్వగలమని నకిరేకల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ ఆరీఫ్ అన్నారు. బాలల హక్కులు, చట్టాలను గురించి వివరించారు. ఏ రూపంలో అయిన వారి బాల్యాన్ని హరించివేసే హుందాగా బతకడాన్ని అణచివేసే ఏ చర్య అయిన వారి మానసిక, శారీరక, భౌతిక అభివృద్ధికి ఆటంకం కలగజేసేదిగా ఉండే ఏ పనిలోనైనా పిల్లల్ని వినియోగించడం బాల కార్మికత కిందకు వస్తుందని సర్కిల్ ఇన్స్పెక్టర్ రాఘవ ఈ సదస్సులో తెలిపారు. పట్టణంలోని ప్రతిషాప్ యజమానులు, ఇటుక బట్టీల యజమానులు మెకానిక్ షాపుల వారు అందరూ కూడా 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకోవద్దని వారిని బడికి పంపేటట్లు వారి తల్లిదండ్రులకు చెప్పాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు అక్కెనపల్లి వీరస్వామి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్




లాయర్స్ పి. ప్రకాశ్రావు, పోతుల మల్లయ్య మరియు వెంకన్నలు పాల్గొన్నారు. పేదరికం సామాజిక భద్రతలేమి బాలకార్మిక వ్యవస్థకు ప్రధాన కారణా లుగా ఉన్నాయని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు కనుకుంట్ల విద్యాసాగర్ రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక ఎస్సై గోపికృష్ణ, జెవివి బాధ్యులు వి. నగేష్, బి. సుధాకర్, పట్టణ ప్రజలు పాత్రికేయులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కల్లు గీత కార్పోరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్‌కు వినతి

*మర్రిగూడ, జూన్ 13 ప్రభాతవార్త*

రాష్ట్ర కల్లుగీత కార్పోరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్‌ను మంగళవారం మర్రిగూడ మండల గౌడ సంఘం నాయకులు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సీఎం కెసిఆర్ కుల వృత్తిదారులకు అందజేస్తున్న లక్ష రూపాయల ఆర్థిక సహాయం ధరఖాస్తుల్లో గీత వృత్తిదారులకు అవకాశం కల్పించకపోవడం పట్ల నిరాశ తెలిపి వినతిని అందజేశారు. నియోజవర్గంలో అధిక జనాభా కలిగిన గౌడ కులస్తులను కుల వృత్తి ఆర్థిక సహాయం పథకంలో చేర్చేందుకు తక్షణం కృషి చేయాలని గౌడ సంఘం నాయకులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. అధికారకంగా ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లాలన్నారు. అనంతరం ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల



గౌడ సంఘం అధ్యక్షులు పందుల రాములుగౌడ్, ఉపాధ్యక్షులు కుక్కదవు ముత్యాలు గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి చెరుకు లింగంగౌడ్, మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చెరుకు శ్రీరాములుగౌడ్, గౌడ సంఘం కార్యవర్గ సభ్యులు అయితగోని యాదగిరిగౌడ్, గునిగంటి యాదగిరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ జన్మదిన వేడుకలు

*కేతేపల్లి, జూన్ 13, ప్రభాతవార్త :*



కేతేపల్లి మండలం భీమవరం గ్రామంలో మంగళవారం గ్రామ సర్పంచ్ బడుగుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ జన్మదిన వేడుకలు గ్రామంలో కేక్ కట్ చేసి, బాణాసంచా పేల్చి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామం లోని గర్భిణీ స్త్రీలకు గుడ్లు, అరటిపండ్లు, ఆపిల్స్, బ్రెడ్ ప్యాకెట్స్ 36 మందికి పంచడం జరిగింది. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు అందరూ కలిసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.

## ఘనంగా బడుగుల జన్మదిన వేడుకలు

*బీబీనగర్, జూన్ 13 ప్రభాతవార్త*



రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ జన్మదిన వేడుకలను మంగళవారం పెంపకం దారుల సంఘం అధ్యక్షులు సోమ రమేష్ కురుమ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. వేడుకల్లో పెంపకం దారుల సంఘం ప్రధాన కార్యదర్శి పేర బోయిన లక్ష్మీనారాయణ యాదవ్, మాజీ సర్పంచు గుండెబోయిన సత్య నారాయణ, బిఆర్ఎస్ మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి డబ్బీకార్ రాజేశ్వర్, గ్రామశాఖ అధ్యక్షులు జిలకపల్లి బాలరాజు, కో-ఆప్షన్ సభ్యులు చింతల రఘుపతి, మడుపు రాకేష్, వార్డు సభ్యులు మెరడి కొండలరెడ్డి, జిలకపల్లి మల్లేశం తదితరులున్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

**...ఎంఏఓ**

*చండూరు,13జూన్,ప్రభాతవార్త:*



డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని మునుగోడు వ్యవసాయ సహాయ సంచాలకులు డి.ఎల్లయ్య అన్నారు. చండూరులో విత్తన దుకాణాలను మంగళవారం మండల వ్యవసాయ అధికారి పి.మల్లేష్‌తో కలిసి ఆయన తనిఖీ చేశారు. నకిలీ విత్తనాలు అరికట్టడంలో భాగంగా ఈ తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. పత్తి విత్తనాలను క్రయవిక్రయాలు చేసే డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని, ఎరువుల దుకాణం లైసెన్స్‌లు, వ్యాలిడిటీ, విత్తనాలకు సంబందించిన బిల్లులు, ఇతర దస్త్రాలు ఉంటేనే క్రయ విక్రయాలు జరపాలని,లేనిచో విత్తన చట్టాన్ని అనుసరించి చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రైతు సోదరులు విత్తనాల లైసెన్స్ ఉన్న దుకాణాలలో మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి,సంబందిత బిల్లును, ఖాళీ ప్యాకెట్‌లను సీజన్ మొత్తం అయిపోయేవరకు భద్రపరుచుకోవాలని కోరారు. నాగలి సాలు తడిసేంతవరకు వర్షం పడినప్పుడు మాత్రమే విత్తనాలు వేసుకోవాలని,లేనిచో విత్తనాలకు పెట్టే పెట్టుబడి పెరుగుతుందని అన్నారు.

## నేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి భూమి పూజ

*కనగల్, జూన్ 13 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు వైద్య ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కనగల్ మండల కేంద్రంలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి శంఖుస్థాపన చేయనున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు తెలిపారు. మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, అధికారులు తప్పనిసరిగా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.

## వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

*మర్రిగూడ, జూన్ 13 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద శాలలో నిర్వహించే వైద్య ఆరోగ్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు రాపోలు యాదగిరి మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బడుగుల జన్మదిన వేడుకలు

*మర్రిగూడ, జూన్ 13 ప్రభాతవార్త*

మండల పరిధిలోని రాజాపేట గ్రామపంచాయితీ పరిధిలో యాదవ సంఘం ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆయన జన్మదినం సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం బడుగుల లింగయ్యయాదవ్‌ను సూర్యాపేటలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిబంధు జిల్లా కమిటీ డైరెక్టర్ లఫంగి నర్సింహ, మాజీ ఎంపిటిసి మారగోని రామన్నయాదవ్, తోటకూరి శంకర్, మాదెం వెంకటయ్య, వల్లంల సంతోషయాదవ్, సీతా నర్సింహ, నున్న గోపుల గిరి, తొడేటి యాదయ్య, ఇస్తారి, వరుణ్, అనిల్, శ్రీను, మైదులు తదితరులు పాల్గొన్నారు.

## బిసి గురుకులంలో డిగ్రీ ప్రవేశాలు

*నాగార్జున సాగర్, జూన్ 13, ప్రభాతవార్త :*

బిసి గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రవేశాల ప్రక్రియ మహాత్మ జ్యోతిభా పూలే వెనుకబడిన తరగతుల బిసి గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రవేశాలను ఈనెల 12 నుంచి 17వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ రజనీకాంత్ తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో బిఏ, బికాం, బిఎస్సిలలో చేరడానికి నిర్వహించిన ప్రవేశ పరీక్షలో ర్యాంక్ సాధించిన విద్యార్థులను చేర్చుకోవడం జరుగుతుందన్నారు. ఎంపికైన విద్యార్థులు వెంటనే కళాశాలలో రిపోర్ట్ చేయాలని ఆయన కోరారు.

## ప్రైవేటు పాఠశాల బస్సులపై ఆర్టీఓ మెరుపు దాడులు

*చౌటుప్పల్, జూన్ 13 ప్రభాతవార్త*

జుప్రైవేటు పాఠశాలలకు పిల్లలను తరలించే బస్సులు పర్మిట్, అన్ని రకాల అనుమతులు తీసుకుని పూర్తి స్థాయిలో బస్సులను ఫిట్‌నెస్‌లో ఉంచుకోవాలని జిల్లా రవాణా శాఖ అధికారి సురేందర్‌రెడ్డి హెచ్చరించారు. పాఠశాల బస్సులపై మంగళవారం ఆయన మెరుపు దాడులు నిర్వహించి ఎలాంటి అనుమతులు, ఫిట్‌నెస్ లేని 3 బస్సులను గుర్తించి వాటిని మల్కాపురంలోని ఫిట్‌నెస్ సెంటర్‌కు తరలించారు. బస్సులపై కేసులు నమోదు చేశామని, పూర్తి స్థాయిలో ఫిట్‌నెస్ తీసుకున్న తర్వాత కేసులను పరిష్కరించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ఘనంగా ఎంపీ లింగయ్య యాదవ్ జన్మదిన వేడుకలు

*చౌటుప్పల్, జూన్ 13 ప్రభాతవార్త*



రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ జన్మదిన వేడుకలను చౌటుప్పల్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ముఖ్య అతిథిగా హాజరై జన్మదిన కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు గుండెబోయిన అయోధ్య ఆధ్వర్యంలో జరిగిన జన్మదిన వేడుకల్లో కౌన్సిలర్ ఆలె నాగరాజు, పట్టణ యాదవ సంఘం అవుల ఏసుదాసు, నల్ల పర్వతాలు యాదవ్, నల్ల గణేష్ యాదవ్, నాగరాజు తదితరులున్నారు.

## బాలకార్మిక వ్యవస్థను అంతం చేసేందుకు కృషి చేయాలి

నార్కట్‌పల్లి, జూన్ 13 (ప్రభాతవార్త)



బాల కార్మిక వ్యవస్థను అంతం చేసేందుకు ప్రతీ ఒక్కరూ కంకణ బద్ధులై ఉండాలని యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన నాయకులు మాదగోని రమేశ్ గౌడ్ అన్నారని గ్రామానికి చెందిన వాడపల్లి నవీన్ అన్నారు. మంగళవారం ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గ్రామంలోని దాదాపు 40 మంది చిన్నారులకు రమేశ్ సహకారంతో పెన్నుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. అజ్ఞానాన్ని విడిచి అక్షర జ్ఞానం వైపు గ్రామంలోని ప్రతి విద్యార్థి అడుగులు వేయాలని వారి అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ సహకరించాలని యువకులు కోరారు.

## పట్టణాభివృద్ధే ధ్యేయం

హుజూర్‌నగర్ జూన్ 13 (ప్రభాతవార్త)



హుజూర్‌నగర్ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో మౌలిక వసతులు కల్పించి అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి అన్నారు. పట్టణంలోని 24వ వార్డులో రూ.4లక్షలతో మంజూరైన సిసి రోడ్డు పనులకు వార్డ్ కౌన్సిలర్ గుంజా భవానితో కలిసి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ యరగాని గురవయ్యగౌడ్, 24వ వార్డు ఇంఛార్జ్ ఎడ్ల విజయ్, నాయకులు దొంతిరెడ్డి నవీన్‌రెడ్డి, ఎండి లతీఫ్, గుంజ వెంకన్న, పందిపోటు గోపయ్య, పయ్యావుల రమేష్, పుష్ప, సంధ్య, ధనలక్ష్మి, కాంట్రాక్టర్ వేముల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు ప్రియా సిమెంట్ వారు ఉచితంగా ఎలక్ట్రిక్ ట్రైసైకిళ్ల పంపిణీ

మేళ్ళచెరువు జూన్ 13 (ప్రభాతవార్త)



మండలంలోని రేయిన్ ఇండస్ట్రీయస్ ప్రియా సిమెంట్ వారు మంగళవారం పరిశ్రమ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోరేవూరు గ్రామానికి చెందిన వికలాంగులు తురక శ్రీను, ఆరిగెల ప్రసాద్‌లకు ఉచితంగా ట్రైసైకిళ్లను అందజేశారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, నిరుపేద లబ్దిదారులు పరిశ్రమ యజమానులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ గుర్రప్ప, శ్రీనివాసరెడ్డి, డిజిఎం వెంకటేశ్వర రావు, ప్రజాప్రతినిధులు, పరిశ్రమఅధికారులు పాల్గొన్నారు.

## నిరుపేద దర్జీకి ఆపన్నహస్తం అందించిన వైస్ చైర్‌పర్సన్ శ్రీలతారెడ్డి

నేరేడుచర్లటౌన్ జూన్ 13 (ప్రభాతవార్త)

నేరేడుచర్ల మున్సిపాలిటీపరిధిలోని పాత నేరేడుచర్లకు చెందిన దర్జీ దీకొండ వెంకన్నకు నేరేడుచర్ల మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి రూ.10వేలు ఆర్థిక సహాయం చేశారు. వెంకన్న తీవ్రఅనారోగ్యానికి గురి కావడంతో మంగళవారం ఆయన స్వగృహానికి వెళ్లి వైద్య ఖర్చుల నిమిత్తం సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, గంట సైదులు, పుల్లారావు, బషీర్, ఎస్‌కె. లతీఫ్, శ్రీనివాస్, చారి, నరేష్, సైదా, దేవ్‌రెడ్డి, సైదిరెడ్డిలుపాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతే బిఆర్ఎస్ ధ్యేయం






### - ఘనంగా మహిళ సంక్షేమ దినోత్సవం

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 13 (ప్రభాతవార్త)

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మహిళ, స్త్రీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని శ్రీలక్ష్మి నర్సింహ ఫంక్షన్ హాల్‌లో మహిళ సంక్షేమ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి హాజరయ్యారు. ముందుగా జ్యోతి పజ్వలన, మహిళ- స్త్రీ సంక్షేమశాఖద్వారా తెలంగాణ ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు, కిశోర బాలికలకు, గర్భిణీలకు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారం, వైద్య ఆరోగ్యపరీక్షలు తదితర అంశాలపై చేసిన చిత్రప్రదర్శన ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి తిలకించి వారిని అభినందించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేస్తుందని, మహిళలు స్వశక్తితో అన్ని రంగాల్లో పురుషులతోపాటు సమాన హక్కులు కల్పిస్తూ చట్ట సభలలో 50శాతం రిజర్వేషన్లు కల్పించిన ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, కెసిఆర్ కిట్టు, మహిళ సంఘాలకు వడ్డీలేని రుణాలు, ప్రత్యేక రిజర్వేషన్లు, మైనార్టీ, గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదే అన్నారు. అనంతరం వివిధ రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలను, మహిళ అధికారులను ఘనంగా సన్మానించారు. బిసి సంక్షేమశాఖ ద్వారా తెలంగాణ ప్రభుత్వం కులవృత్తులకు అందిస్తున్న రూ.1 లక్ష చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిపివో యాదయ్య, ఎమ్మెల్యే సైదిరెడ్డి సతీమణి రజిత, ఐసిడిఎస్ ఇంఛార్జ్ సిడిపివో హేమాదేవి, మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, నేరేడుచర్ల మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ చల్లా శ్రీలతారెడ్డి, మఠంపల్లి ఎంపిపి ముడావత్ పార్వతి కొండానాయక్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లు, ఆయాలు, వివిధ శాఖల అధికారులు, మహిళలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఓపెన్ ఐస్ సొసైటి ఆధ్వర్యంలో చేయూత


హుజూర్‌నగర్ జూన్ 13 (ప్రభాతవార్త)



ఓపెన్ ఐస్ సొసైటి ఆధ్వర్యంలో మంగళవారం 75కేజీల బియ్యంను ఓపెన్ ఐస్ సొసైటి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. సాగర్ సిమెంట్ ఫ్యాక్టరీలో పని చేస్తున్న పెదవీడు గ్రామానికి చెందిన నర్సింహారావు 25కేజీల బియ్యంను పట్టణంలోని శ్రీనగర్‌కాలనీలోగల మస్జిదులో ఆర్థికంగా వెనుకబడిన బాలికలకు చెందిన ఉర్దూ మీడియం పాఠశాల, హాస్టల్ వసతి ఉన్న మదర్సా జామి అతుల్ మోమినాత్ ఖాస్మియ నిర్వాహకుడు అబ్దుల్ రహమాన్‌కు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా 25 కేజీల బియ్యంను సీతారాంనగర్ మసీదులో ఉంటూ చదువుకుంటున్న బాలుర నిర్వాహకులు షాహనూర్‌కు, మిగతా 25 కేజీల బియ్యంను మట్టపల్లి బైపాస్ రోడ్డులోగల మసీద్‌లో ఉంటూ చదువుకుంటున్న బాలుర నిర్వాహకులు షేక్ మహ్మద్‌కు పుట్టినరోజు జరుపుకుంటున్న జీవన్ చేతుల మీదుగా అందజేశారు. వివిధ ప్రాంతాలలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన బాల బాలికలు వేరువేరుగా ఈమదర్సా హాస్టళ్లలో ఉంటూ ఇక్కడ ఉర్దూ పాఠశాలలో చదువుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఓపెన్ ఐస్ సొసైటి సభ్యులు సులువ శ్రీను, షేక్ అబ్దుల్ మజీద్, షేక్ దస్తగిరి, పల్లపు దాసు కృష్ణ, మీసాల సంతోష్‌కుమార్, రమేష్ పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా రేణుకా ఎల్లమ్మ కల్యాణ మహోత్సవము

చౌటుప్పల్, జూన్ 13 (ప్రభాతవార్త)



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లింగోజిగూడెంలో శ్రీశ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ కల్యాణ మహోత్సవ వేడుకలను మంగళవారం కన్నుల పండుగగా నిర్వహించారు. కల్యాణోత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. వేడుకల నిర్వాహణ కోసం మాజీ సర్పంచ రామనగోని శంకర్ తనవంతుగా సమకూర్చిన రూ.200116లను అందజేయడంతో పాటు ఉత్సవాలకు హాజరైన భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, నాయకులు పిల్ల బుచ్చయ్య, ఓబిసి మోర్చా జిల్లా నాయకులు దాసోజు భిక్షమాచారి, ఎర్ర గణేస్, కడారి ఐలయ్య, ఊదరి రంగయ్య, రామనగోని నర్సింహ, పర్నె శేఖర్, అంజిరెడ్డి, మందోరి సురేష్, గాలయ్య, బొడ యాదయ్య, మల్లేశం, బోసి నర్సింహ, కృష్ణ, యాదయ్య, నర్సింహ, ఊదరి అంజయ్య తదితరులున్నారు.

## ఘనంగా బడుగుల జన్మదిన వేడుకలు

నేరేడుచర్లటౌన్ జూన్ 13 (ప్రభాతవార్త)

రాజ్యసభ సభ్యుడు, బిఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్ జన్మదిన వేడుకలను మంగళవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ, మండలపార్టీ కార్యాలయాల్లో వేరు వేరుగా జన్మదిన వేడుకలు నిర్వహించి కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయా కార్యక్రమాలల్లో బిఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు చల్లా శ్రీలతారెడ్డి, అరిబండి సురేష్‌బాబు, మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య, మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మార్కెట్ వైస్ చైర్మన్ మురళి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ వల్లంశెట్ల రమేష్‌బాబు, పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు చిత్తలూరి సైదులు, ఎల్లబోయిన లింగయ్య, గ్రంధాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ, బిఆర్ఎస్‌పార్టీ నాయకులు ఉన్నారు.



# మహిళ సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి





## ...ఎమ్మెల్యే రవీంద్రకుమార్

**దేవరకొండ,13జూన్,ప్రభాతవార్త:**

మహిళ సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం మహిళా సంక్షేమ దినోత్సవాన్ని పురస్క రించుకుని పట్టణంలోని సాయిరమ్య ఫంక్షన్ హాల్‌లో ఐసిడిఎస్,ఐకెపి మహిళ సంఘాల ఆధ్వ ర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రవీంద్రకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం చర్యలు తీసు కుంటూ అన్నిరంగాలలో ప్రభుత్వం ఆదుకొని చేయూతనిస్తుందని అన్నారు. అంగన్వాడి వర్కర్లను అంగన్వాడి టీచర్లుగా పిలవడంతో వారి గౌరవం పెరిగిందన్నారు. అంగన్వాడీ టీచర్లు, ఆయాల వేతనాలు పెరిగినట్టు ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలోవందశాతం ప్రసవాలు జరగాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కెసిఆర్ కిట్టు ప్రవేశపెట్టడం జరిగిందని, దీంతో ప్రభుత్వ ఆసుపత్రులలో జరిగే ప్రసవాలు పెరిగా యన్నారు. ఆడపిల్లల భద్రతకోసం ప్రభుత్వం ప్రత్యేకంగా షీటీం బృందాలు,సిసి కెమెరాల ద్వారా నిరంతర నిఘా పెట్టిందన్నారు.షీటీమ్స్, భరోసా కేంద్రాలతో తెలంగాణ రాష్ట్రం దేశంలో నెంబర్‌వన్‌గాఉందని అన్నారు. షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి పథ కాలతో వేల కుటుం బాలు లబ్దిపొందుతున్నారని, ఈ పథకంతో బాల్యవివాహాలకు అడ్డుకట్ట పడినట్లని తెలిపారు. బాలికల చదువుకోసం గురుక లాలు, గర్భిణీ స్త్రీలకోసం ఆరోగ్యలక్ష్మి, వితంతు, ఒంటరిమహిళలకు ఆసరా పెన్షన్లు ప్రభుత్వం అందజేస్తున్నట్లు తెలిపారు. నియోజక వర్గంలో 7 మండలాల పరిధిలో 284 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి, 221 సంఘాలకు శ్రీనిధిద్వారా 26.63 కోట్ల రుణాలు ఇప్పించి నట్లు ,చెక్కులను సంఘం సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. అదేవిధంగా ఉత్తమ సేవలందించిన మహిళలను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించి, మెమొంటోలు అందజేశారు. ఈ కార్య క్రమంలో ఆర్డీవో గోపిరామ్, జిల్లా మహిళాశిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటి చైర్మన్ కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి,ఎంపిపిలు సునీత జనార్ధన్‌రావు, ప్రతాప్‌రెడ్డి, జెడ్పీటిసిలు మారు పాకుల అరుణ సురేష్‌గౌడ్, కేతావత్ బాలు,వైస్ ఎంపిపిలు చింతపల్లి సుభాష్, సరిత నరసింహ, ముత్యా లమ్మ రాములు, సిడిపివో లావణ్య, ఎంపిడివో శర్మ, డిఆర్‌డిఏ నోడల్ ఆఫీసర్ బాషపాక చంద్రశేఖర్, మండల సమాఖ్య ఏపిఎంలు వడ్లమల్ల యాదయ్య, బి.శ్రీనివాస్, పురుషోత్తం, జయప్రసాద్, నాగలీల, విజయలక్ష్మి, లలిత, శ్రీనిధి మేనేజర్ శ్రీనివాస్, అసిస్టెంట్ మేనేజర్ బాబు,సిసి ఫర్మానాయక్, సత్యవతి, వివోఎల్ ముదిగొండ రామదాస్, మహిళా సంఘాల సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే రవీంద్రకుమార్

**దేవరకొండ,13జూన్,ప్రభాతవార్త:**



నేషనల్ బాక్సింగ్ ఛాపియన్ గేమ్స్‌లో లో గోల్డ్‌మెడల్ సాధించిన దేవరకొండ మండలం ముదిగొండ గ్రామానికి చెందిన కొలుకులపల్లి ప్రవళికను దేవరకొండ శాసన సభ్యులు ,బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో రాణించడం అభినందనీయం అని అన్నారు. విద్యార్థులు క్రీడలలో రాణించాలని, క్రీడాకారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్య క్షులు టివిఎన్ రెడ్డి, బాలయ్యా, బొడ్డుపల్లి కృష్ణ,పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**వేములపల్లి, జూన్ 13 ప్రభాతవార్త**

వేములపల్లి మండలం రావులపెంట జడ్‌పిహెచ్‌సిలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒడజేసిన ఉచిత పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. ఈసందర్భంగా రావులపెంట ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానో పాధ్యాయులు మాలి జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల ల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందన్న విషయం నైపుణ్యం కలిగిన ఉపా ధ్యాయులు ఉంటారని ప్రతి విషయాన్ని విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధిస్తారన్నారు. మన ఊరు-మన బడిలో భాగంగా పాఠశాలలో స్మార్ట్ తరగతి గదులు, గ్రీన్స్‌బోర్డులతో పాటు మౌలిక వసతులు సమకూర్చడం జరిగిందని పరిసర గ్రామాల ప్రజలు ఆంగ్ల మాధ్యమ విద్య కొరకై రావులపెంటకు వస్తున్నారని వారందరినీ మంచి పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. అంకితభావంతో పనిచేయడానికి



మా ఉపాధ్యాయులు సిద్ధంగా ఉన్నారని తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల మోజులో పడి అధిక ఫీజులు కట్టకుండా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు వినోద్ కుమార్, అమరేందర్ రెడ్డి, కృష్ణయ్య, శ్రీధర్‌కుమార్, చైతన్యలత, గుడిపాటి కోటయ్య, చాడ విజయనిర్మల, పెండెం నాగలక్ష్మి, సక్కుబాయి, వీరయ్య పాల్గొన్నారు.

## సిబ్బంది అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కాకుడదు

### -మున్సిపల్ కమీషనర్

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**



నర్సరీ సిబ్బంది అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కాకుడదని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు తీసుకోబడునని మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని రేగుంట వార్డులో నర్సరీని మున్సిపల్ కమీషనర్ పరిశీలించారు. ఈ మేరకు కమీషనర్ మాట్లాడుతూ ఈనెల 19న హరితోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం ఉన్నందున నర్సరీ పక్కన ఖాళీ స్థలంలో మొక్కలు నాటేందుకు ఫిట్టింగ్ చేయించి మొక్కలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నర్సరీలో పనిచేసే సిబ్బంది పర్మిషన్ లేకుండా విధులకు గైర్హాజరైన, విధుల్లో నిర్లక్ష్యం చేసిన తగు చర్యలు తీసుకోబడునని తెలిపారు. రాబోయే వర్షకాలంలో మొక్కలు నాటేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ విష్ణు, జూనియర్ అసిస్టెంట్ విజయ్,ముజిబ్, అనిల్, జనార్ధన్, హరితహారం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమ దినోత్సవ వేడుకలకు తరలివెళ్లిన మహిళలు

**వేములపల్లి, జూన్ 13 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం దశాబ్ది ఉత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం మిర్యాలగూడ పట్టణం శ్రీమన్నారాయణ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మహిళ సంక్షేమ దినోత్సవం వేడుకల్లో పాల్గొనేందుకు వేములపల్లి, మాడ్గులపల్లి మండలాల నుంచి ప్రజాప్రతినిధులు, అధికారులు అంగన్వాడీ ఐకెపి సిబ్బంది తరలివెళ్లారు. అంగన్వాడీ సిబ్బంది బతుకమ్మలతో మహిళా సంక్షేమ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. మిర్యాలగూడ ఎంఎల్ఏ నల్లమోతు భాస్కర్‌రావు తదితరులు మహిళలను అభినందించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ తిప్పన విజయసింహారెడ్డి, జడ్‌పి కో-ఆప్షన్ సభ/్యడు ఎండి మోసిన్‌అలీ, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, మండల కో-ఆప్షన్ సభ్యుడు షేక్ మౌలాలి, సర్పంచులు అలుగుబెట్టి గోవిందరెడ్డి, మజ్జిగపు పద్మసుధాకర్ రెడ్డి, అంగన్వాడీ సూపర్‌వైజర్లు రజిని, సునీలతో పాటు టీచర్లు వడ్డే సరిత, రాధ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బడుగుల లింగయ్య జన్మదిన వేడుకలు

**మాడ్గులపల్లి, జూన్ 13 ప్రభాతవార్త**

మాడ్గులపల్లి మండలం పాములపాడు గ్రామంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ పుట్టినరోజు వేడుకలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సర్పంచ్ యాతంలక్ష్మి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గర్భిణీ స్త్రీలకు వృద్ధులకు పండ్లు, గుడ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి యాతం కళింగారెడ్డి, డా.సంజయ్‌కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు చింతకాయల సైదులు యాదవ్, గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు ఈదయ్య, సైదులు, మాజీ సర్పంచ్ చింతచెర్ల జానయ్య, దామెర్ల సంపత్, కు ర్రి నవీన్, మామిడి సైదులు, ఏర్పుల సైదులు, జగన్, గణేష్, సాగర్, నాగరాజు, మధు, తేజ తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ సంవాద్ కార్యక్రమంలో ప్రసంగించిన ఆత్మనగర్ సర్పంచ్

**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :**

క్వాలిటి కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహించిన సర్పంచ్ సంవాద్ కార్యక్రమంలో మెట్‌పల్లి మండలంలోని ఆత్మనగర్ సర్పంచ్ జరుపుల శ్రీనివాస్ మంగళవారం పాల్గొని సంబంధితాంశాలపై ప్రసంగించారు. ఈ మేరకు ఆత్మనగర సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాలు అంటే భారతదేశం, పట్టణాలు కాదు అని గ్రామ పంచాయితీలకు పూర్తి అధికారాలు ఇవ్వాలి, డిజిటలేజేషన్ చేయాలని ఆధార్, రేషన్, పెన్షన్‌లలో మార్పులు వంటి పనులు గ్రామ పంచాయితీలలో జరగాలని తెలిపారు. చాలా విషయాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన కార్యక్రమంలో తెలంగాణ గ్రామంలో ఎన్నో గొప్ప మార్పులు వచ్చాయని తెలిపారు. ఫండ్స్ విషయంలో ప్రస్తుత జనాభా ప్రతిపాదికన అల్లోకేషన్ జరగాలని, గ్రామ పంచాయితీలకు పూర్తి స్వేచ్ఛ ఉండాలని తెలిపారు. సకాలంలలో బిల్లులు చెల్లించాలని గ్రామ పంచాయితీ సిబ్బందికి నేరుగా కే ంద్రం నుండి జీతాలు చెల్లించాలని తెలిపారు.

# కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ దేశంలో ఎక్కడ లేదు : ఎమ్మెల్యే



**తిరుమలగిరి 13 ప్రభాతవార్త :** పేదింటి ఆడబిడ్డ పెళ్లి కోసం రాష్ట్ర ప్రభుత్వం అందించచే కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం దేశంలో ఏ రాష్ట్రంలో లేదని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని శుభమస్తు పంక్షన్‌హాల్లో మహిళ సంక్షేమ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం కెసిఆర్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు. కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ పథకంలో లక్ష 16 వేల రూపాయలు అందిస్తున్నామని ఇప్పటి వరకు తుంగతుర్తి నియోజకవర్గం 9 మండలాల్లో 11200 మందికి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం అందించామని తెలిపారు. 49 వేల మందికి ఆసరా పింఛన్లు, రైతులకు రైతు పెట్టుబడి కోసం 93700 మందికి రైతు బంధు అందజేశామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవమైన మహిళలు 8745 మందికి కెసిఆర్ కిట్లు అందజేశామన్నారు. ఏ కారణం చేతనైన చనిపోయిన రైతులు 1100 కుటుంబాలకు రైతు భీమా అందించామని తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో 24 గంటల కరెంట్, ఎస్సారెస్పీ కాలువ ద్వారా చివరి భీడు భూములకు నీళ్ల అందించిన ఘనత కెసిఆర్‌దేనని ఆయన చెప్పారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు రంజాన్, క్రిస్‌మస్, బతుకమ్మ పండుగలకు మహిళలకు చీరలతో పాటు దుస్తులు అందించామని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతంలో గ్రామపంచాయతీ భవనాలు, పాఠశాలలకు అదపను తరగతి గదులు, సిసి రోడ్లు వేయించామని వాటితో పాటు ఆట స్థలాల కోసం క్రీడా మైదానం, స్మశాన వాటికలు ఏర్పాటు చేశామని చెప్పారు. మహిళ సంక్షేమాన్ని అన్ని వర్గాల ప్రజల కోసం కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం కెసిఆర్‌దేనని ఇలాంటి ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మొదటగా మార్కెట్ యార్డు నుండి శుభమస్తు పంక్షన్‌హాల్ వరకు బతుకమ్మలు, బోనాలతో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మెన్ గుజ్జ దీపిక యుగందర్‌రావు, మార్కెట్ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, మున్సిపల్ చైర్మెన్ పోతరాజు రజిని రాజశేఖర్, ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత, మున్సిపల్ వైస్ చైర్మెన్ రఘునందన్‌రెడ్డి, పిడి కిరణ్‌కుమార్‌రెడ్డి, తహసీల్దార్ రమణరెడ్డి, ఎంపిడిఓ ఉమేష్‌చారి, తొమ్మిది మండలాల ఎంపిపిలు, జడ్పిటిసిలు, అంగనివాడి సూపర్‌వైజర్లు, పంచాయతీ కార్యదర్శులు, అంగనివాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.




# అర్హులైన పేదలందరికీ డబల్‌బెడ్ రూమ్ ఇండ్లు సాధించేంతవరకు ఉద్యమాలకు సిద్దం కావాలి




**మోతె, జూన్ 13, ప్రభాతవార్త:** అర్హులైన పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు దక్కేంతవరకు అలుపెరగని పోరాటాలకు సిద్ధం కావాలని బహుజన్ సమాజ్ పార్టీ కోదాడ నియోజవకర్గ ఇంచార్జి పిల్లుట్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం మోతె తసల్దార్ కార్యాలయం ముందు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మోతె మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష రెండవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలిపి ఆయన మాట్లాడుతూ మోతె మండలంలోని రావిపహాడ్ అప్పన్నగూడెం, విబలాపురం, నాగయ్యగూడెం, మోతె గ్రామాల్లో 150 ఇళ్లను ఏడు సంవత్సరాల క్రితం ప్రభుత్వం నిర్మించిందని వాటిని అర్హులైన పేదలకు ఇవ్వాలని అనేక పోరాటాల ఫలితంగా ప్రభుత్వం దిగివచ్చిందన్నారు. అర్హులైన పేదలకు డబుల్‌బెడ్ రూం ఇండ్లు ఇవ్వకుండా అర్హత లేని వారికి డబల్‌బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఈ ఐదు గ్రామాల్లో అత్యదిక మంది బీసీ కులానికి చెందినవారు ఎలాంటి వ్యసాయం, ఇల్లు, లేనివారు, వికలాంగులు అత్యదికంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు డబల్‌బెడ్‌రూమ్ ఇల్లు ఇవ్వాలని పోరాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులు పై దాడి చేసిన మోతె ఎస్ఐ మహేన్‌ను ఎందుకు సస్పెండ్ చెయ్యలేదో సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. డబల్‌బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో జరిగిన అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ కలగజేసుకుని పంపినీ చేయాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ నాయకుల బెదిరింపులకు బయపడే ప్రసక్తే లేదని, అందరం కలిసి ఐక్యంగా ఉద్యమిస్తే డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు సాధించడం ఖాయమాన్నరు. పేదలు చేస్తున్న పోరాటానికి బీఎస్పీ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ రిలే నిరాహార దీక్షకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సామ వెంకట్‌రెడ్డి, దోసపాటి చిరంజీవి, రాంపురం తండా సర్పంచి నాగు నాయక్, తదితరులు పాల్గొని మద్దుతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, సీపీఎం మండల కార్యదర్శి ముల్కూరి గోపాల్‌రెడ్డి, డివైఎఫ్ఐ మోతె మండల అద్యక్షులు వెలుగు మధు చెగువేరా, డబల్‌బెడ్ రూమ్ ఇండ్ల సాదన కమిటీ మండల ప్రధాన కార్యదర్శి వీరమల్ల వెంకట్, సీపీఎం మండల కమిటీ సబ్యులు నాగం మల్లయ్య, నాయకులు శీలం సతీష్, పొడగంటి నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థినికి ఆర్థిక సహకారం అందజేసిన ఎంపి కోమటిరెడ్డి

**నార్కట్‌పల్లి, జూన్ 13 ప్రభాతవార్త :** ఆర్థిక స్థోమత లేక చదువుపై ఎంతో మక్కువ ఉండి పట్టుదలతో చదువుతున్న తమ కూతురుని పూర్తి స్థాయిలో చదివించలేకపోతున్నామని భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డిని ఆశ్రయించగా ఆయన వెంటనే వారికి ఆర్థిక సహాయం అందజేసి ఆసరాగా నిలిచారు. వివరాలలోకి వెళ్ళగా నకిరేకల్ నియోజకవర్గం కట్టంగూరు మండలం పిట్టంపల్లి గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థిని నల్ల అనుష నార్కట్‌పల్లి కామినేని ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ మెడికల్ కాలేజీలో బిఎస్సీ నర్సింగ్‌లో 2వ సంవత్సరం చదువుతున్నది. కాగా వారి ఆర్థిక పరిస్థితి బాగోలేక చదువుకు కావలసిన ఫీజులు చెల్లించలేకపోతున్నామని నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బతుత్ల ఉషయ్యను సంప్రదించగా ఆయన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళగా మంగళవారం హైద్రాబాదులోని ఆయన నివాసానికి విద్యార్థినిని పిలిపించి వారికి వెంటనే రూ.50,000 ఆర్థిక సమాయాన్ని అందజేయడంతో పాటు భవిష్యత్తులో కూడా పూర్తి సహాయ సహకారాలను అందజేస్తానని హామీ ఇచ్చి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. తమ పరిస్థితిని తెలపగానే ఆపన్నహస్తాన్ని అందజేసి అండగా నిలిచిన కోమటిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు అనుష మరియు ఆమె కుటుంబ సభ్యులు. కార్యక్ర మంలో నల్లబోతు సత్తయ్య , బొడిగె స్వామి , బొప్పని జాని, మేక శరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మహిళల సంక్షేమమే కేసిఆర్ లక్ష్యం : ఎమ్మెల్యే కూసుకుంట్ల



**సంస్థాన్‌నారాయణపురం, జూన్ 13 ప్రభాతవార్త :** దేశంలో ఏ రాష్ట్రంలో చేపట్టని విధంగా మహిళల సంక్షేమానికి సిఎం కేసిఆర్ సహసోపేతమైన నిర్ణయాలు తీసుకుని అమలు చేస్తున్న ఘనత సిఎం కేసిఆర్‌కే దక్కుతుందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మహిళా సంక్షేమ దిన్సోవంను పురస్కరించుకుని నియోజకవర్గ స్థాయి వేడుకలను నారాయణపురంలోని జైహింద్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వడ్డీ లేని రుణాలను మంహిళలకు విరివిగా అందించి వారి సంక్షేమానికి పెద్దపీఠ వేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా నియోజవకర్గంలో ఉన్న మహిళా సంఘాలకు రూ.26.32 కోట్ల చెక్కులను మహిళా సంఘాల ప్రతినిధలుకు అందజేశారు. నారాయణపురం, పట్టుపాక గ్రామాలకు చెందిన చేనేత జౌళీ శాఖకు సంబంధించిన రూ.3.19 కోట్ల చెక్కులను, చేనేత బీమా పథకం కింద రూ.10 లక్షల విలువచేసే చెక్కులను ఆయన కార్మికులకు అందజేశారు. ప్రతిభ కనపర్చిన విద్యార్థినీలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మహిళా సంక్షేమం, గ్రామాల అభివృద్దికి సిఎం కేసిఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్దిని వివరించారు. కార్యక్రమంలో ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశంగౌడ్‌తో పాటు సింగిల్‌విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, ఆసరా ఫౌండేషన్ చైర్మన్ బోళ్ల శివశంకర్, నియోజవకర్గంలోని పలువురు మహిళా సర్పంచులు, ఎంపిటిసిలు, వివిధ స్థాయిలోని ప్రజా ప్రతినిధులు తదితరులున్నారు.



# రైతులకు సంకెళ్ళు వేయడం సిగ్గుచేటు

## –డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



**భువనగిరి, ప్రభాతవార్త :**

న్యాయం కోసం శాంతియుతంగా ధరాన్న రాస్తారోకో నిర్వహిస్తున్న త్రిబుల్ ఆర్ భూ బాధిత రైతులకు అక్రమ కేసులు బనాయించి నేరస్తులుగా సంకెళ్ళు వేసి కోరుకు తీసుకురావడాన్ని డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి మీడియా సమావేశంలో తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వానికి సిగ్గు చేటు అని అన్నారు. మంత్రి జగదీశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే పైళ్ళశేఖర్‌రెడ్డి ఆదేశాలతోనే పోలీసులు రైతులపై నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేసి అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపించారు. దశాబ్ధి ఉత్సవాల సందర్భంగా రైతులకు సంకెళ్ళు వేసి అలైన్మెంట్ మార్చేంతవరకు రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తూనే ఉంటుందని రానున్న రోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బిస్కుంట సత్యనారాయణ, వలిగొండ ఎంపీపీ రమేష్, కౌన్సిలర్ కైరం కొండ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు బలమైన పునాధులు వేసిన ప్రభుత్వం

## ప్రభుత్వానికి మహిళలు అండగా నిలబడాలి

## మహిళా సంక్షేమ దినోత్సవంలో మంత్రి



ప్రభాతవార్త, సూర్యాపేట

మహిళా ఆర్థిక స్వాలంభన ద్వారానే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని, ముఖ్యమంత్రి కెసిఆర్ అధికారంలోకి వచ్చిన తరువాత మహిళా సాధికారతకు బలమైన పునాధులు ఏర్పడ్డాయని ప్రభుత్వానికి మహిళలు అండగా నిలబడాలని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం సూర్యాపేట పట్టణంలో జరిగిన మహిళా సంక్షేమ దినోత్సవంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. జ్యోతిప్రజ్వలన చేశారు. బతుకమ్మలు, బోనాలతో మహిళలు ఆనందోత్సాహాలతో వేడుకలు నిర్వహించారు. సేంద్రీయ ఎరువులతో పండించిన కూరగాయలతో పేర్చిన బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర భ్ంగా మంత్రి జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ కుటుంబస్వామ్యంలో మహిళల పాత్ర కీలకమన్నారు. మహిళలు పాటించే ఆర్థిక పొదుపు కుటుంబానికి, సమాజానికి తద్వారా రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాధులు అన్నారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం బలమైన పునాధులు వేసిందన్నారు. మాతా శిశు మరణాల సంఖ్య తగ్గిందన్నారు. షీ టీమ్స్ మహిళలకు రక్షణ కల్పించడంలో మానసిక ధైర్యాన్ని ఇనుమడింపజేయడంలో ప్రముఖ పాత్ర వహించాయన్నారు. విద్యుత్‌శాఖలో మహిళలకు ఉద్యోగావకాశాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దక్కిందన్నారు. ఆరోగ్యలక్ష్మి పథకం కింద గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు లబ్ది కలిగిందన్నారు. అంగన్‌వాడీ సిబ్బందికి గౌరవ వేతనం పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. వికలాంగులు, వృద్దులు, వితంతువులకు ఫించన్‌లు పెంచిన ఘనత కూడా ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దక్కుతుందన్నారు. ఆరోగ్య మహిళ పథకం మంచి సత్ఫలితాలనిస్తుందన్నారు. గృహ హింస, లైంగిక వేధింపుల నుండి మహిళల రక్షణకు ప్రత్యేకంగా సూర్యాపేటలో ఏర్పాటు చేసిన భరోసా కేంద్రం ఎంతో భరోసానిస్తుందన్నారు. మహిళా సాధికారత మరింత పురోభివృద్ది చెందాలన్నారు. కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, పెన్‌పహాడ్ జసడ్పీటీసి అనిత, చివ్వెంల ఎంపిపి ధారావత్ కుమారి, ఆత్మకూరు తహసీల్దార్ పుష్ప, మున్సిపల్ కౌన్సిలర్లు కవిత, కమల, రేణుక, లక్ష్మి, స్రవంతి, భద్రమ్మ, నీలాభాయి, లక్ష్మి, జ్యోతి, శ్రీవిద్య, జిల్లా సంక్షేమ అధికారిణి జ్యోతి పద్మ, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ శిరీష, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ శారద తదితరులు పాల్గొన్నారు.



చినా న్నరులకు మంత్రి చేతుల మీదుగా అక్షరాభ్యాసం చేశారు. కూరగాయలతో పేర్చిన బతుకమ్మలు ఆకర్షణగా నిలిచాయి.

# అక్రమణకు గురి అవుతున్న భూములు

## పంట కాలువలు మాయం పట్టించుకోని అదికారులు

పెన్‌పహాడ్, జూన్ 13, ప్రభాతవార్త:



ఆర్‌అండ్‌బీ రహదారుల వెంట భైములు ఆక్రమణకు గురి అవుతూన్నాయి. లిఫ్ట్ కింద ఉన్న పంట కాలువలను కొంత మంది రైతులు పూడ్చివేసి అక్రమణకు పాల్పడడంతో ఏండ్ల నాటి నుంచి కొనసాగుతున్న మాయమౌతున్నాయి. ఐనప్పటికీ సంబంధిత అదికారులు పట్టించుకోపోవడం శోచనీయం అదే కోవకు చెందిన సంఘటన మండలంలోని అనంతారం నుంచి దోసపహాడ్ ఆర్‌అండ్‌బి రోడ్ వెంట కొనసాగుతుంది. అనంతారం గ్రామానికి చెందిన ఓ రైతు గతంలో అమర్చిన స్థంబాలను పుడ్చి సుమారు 5 నుండి 10 గజాలు మేర రోడ్డుని అక్రమించి జేసీబీలతో భూమిని చదువును చేసి దోసపహాడ్ లిఫ్ట్ 22.23 కేనాల్ ఆనుకోని ఉన్న పంట కాలువలను పుడ్చి వేసి ఆక్రమించారు. సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రభుత్వ భూములు పంట కాలువలు ఆక్రమణకు గురి ఐతున్నాయి. ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్న భూ ఆక్రమణ దారులకు అడ్డుకట్ట వేయకపోతే ఇలాంటి ఆక్రమణలు అనేకంగా జరిగే అవకాశం లేకపోలేదు. ఎప్పటికైనా సంబందిత అదికారులు అక్రమంగా ఆక్రమించుకున్న భూములను పంట కలవలను పరిరక్షించి హద్దులు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

# నాణ్యమైన విత్తనాలు ఎరువులు సకాలంలో సబ్సిడీపై రైసతులకు అందించాలి

ఆలేరు, జూన్ 13, ప్రభాతవార్త:



నాణ్యమైన విత్తనాలు ఎరువులు సకాలంలో సబ్సిడీపై రైతులకు అందించాలని అఖిలబారత రైతుకూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి అన్నారు. మంగళవారం స్తానిక తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో ఏఐకేఎంఎల్ ఆధ్వర్యంలో దర్నా చేపట్టారు. అనంతరం తాసిల్దార్ రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా ఐకమ్స్ జిల్లా అద్యక్షులు కల్లెపు అడవయ్య, డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, ప్రజా సంఘాల నాయకులు మామిడాల బాల మల్లేష్, నేరేడు స్వామి, ఎలగందుల సిద్దులు, పైసా రాందాస్, బుషే శ్రీశైలం, దరా బాస్కర్, ఇక్కిరి సిద్దులు, కొత్తపేట వీరమల్లు, వైశ్య రామదాసు, వలిగొడ్డ నవీన్, మారుజోడుకుమార్, పంజాల మురళి తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట, నల్లగొండకు ట్రామా సెంటర్లు మంజూరు

## రూ. 47.50 కోట్లు మంజూరు

## అత్యవసర చికిత్సలకు ఉపయోగపడనున్న సెంటర్లు

ప్రభాతవార్త, సూర్యాపేట

రోడ్డు ప్రమాద భాదితులకు అత్యవసర చికిత్సలు అందించేందుకు, ప్రాణాపాయం నుండి కాపాడేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం సూర్యాపేట, నల్లగొండకు ట్రామా సెంటర్లను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రెండు జిల్లాలతో పాటు రెండు తెలుగు రా ష్ట్రాల ప్రజలకు ఈ సెంటర్లు ఉపయోగపడనున్నాయి. సూర్యాపేట జిల్లా కేంద్రం హైద్రాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై ఉండడం, నల్లగొండ హైద్రాబాద్ - అద్దంకి జాతీయ రహదారిపై ఉండడంతో రోడ్డు ప్రమాదానికి గురైన భాదితులను ప్రాణాపాయం నుండి కాపాడేందుకు ఈ సెంటర్లను మంజూరు చేశారు. ఆధునిక పరిజ్ఞానం, అన్ని వసతులతో ఏర్పాటు చేసేందుకు గాను ప్రభుత్వం రూ. 47.50 కోట్లు మంజూరు చేసింది. సూర్యాపేట, నల్లగొండ జిల్లా కేంద్రాలలో మెడికల్ కళాశాల ప్రాంగణాల్లో ఏర్పాటు చేయనున్న ఈ ట్రామా కేంద్రాలలో రోడ్డు ప్రమాద భాదితులకు అత్యవసర చికిత్సలు అందించనున్నారు. ఆధునిక పరిజ్ఞానంతో రూపొందించిన వైద్య సదుపాయాలు కల్పించనున్నారు. రెండు మెడికల్ కళాశాలల్లో వైద్య విద్యనభ్యసిస్తున్న వైద్య విద్యార్థులు ఉండడంతో రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్న క్షతగాత్రులకు వైద్యం సులువుగా అందించవచ్చున్నదే ప్రభుత్వ లక్ష్యం. అత్యవసర చికిత్సల నిమిత్తం సుదూర ప్రాంతాలకు వెళ్లాలంటే సకాలంలో వైద్యం అందక ప్రాణాలు కోల్పోయే క్షతగాత్రులను కాపాడేందుకు ఈ కేంద్రాలు పనిచేస్తాయి. ఆక్సిజన్‌తో పాటు 23 గంటలు అన్ని విభాగాల వైద్యులు ఈ కేంద్రాల్లో అందుబాటులో ఉంటారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ ఆసుపత్రులకు మహర్ధశ కలగడంతో పాటు సూర్యాపేట, నల్లగొండలో మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేయడం అత్యాధునిక వైద్య సదుపాయాలతో ట్రామా కేంద్రాలను ఏర్పాటు చేయడం హర్షణీయమంటున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి ఈ కేంద్రాలు సంజీవనిగా పనిచేస్తాయంటున్నారు. కేంద్రాల మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డికి పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

# స్కూళ్లకు మరో వారం రోజుల పాటు సెలవలు

ఆలేరు, జూన్ 13, ప్రభాతవార్త:



ఆలేరు రాష్ట్రంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు మరో వారం రోజుల పాటు సెలవలు ప్రకటించాలని, తెలంగాణ ఆర్టీఐ ఫోరమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖుర్షిద్ పాసా, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రహదారి బంగాల్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఎండలు అధికంగా ఉన్న కారణంగా, పిల్లలు ఎండ వేడిమిని తట్టుకోలేకపోతున్నారన్నారు. వారం రోజుల పాటు సెలవలు ప్రకటించాలన్నారు.

# ప్రభుత్వ ప్రభుత్వ కాంట్రాక్టు పనుల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

చిట్యాల, జూన్ 13 ప్రభాతవార్త



నాగరిక సమాజానికి నిర్మాతలైన వడ్డెరులకు వారి తరతరాలకు కృతజ్ఞతగా ప్రభుత్వ కాంట్రాక్టు పనుల్లో 50 శాతం వడ్డెరులకే కేటాయించాలని ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి అన్నారు. ప్రభుత్వ కాంట్రాక్టు పనుల్లో వడ్డెరులకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని, వడ్డెరులు కొండలు, గుట్టలు కొట్టుకుని జీవితంచే సంచార జాతిగా ఉన్నందున ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. వృత్తిదారులకు కెసిఆర్ ఇచ్చే లక్ష రూపాయల పథకానికి రైతుబంధు లబ్దికి సంబంధం లేకుండా చేయలన్నారు. వడ్డెరులకు రూ. 5 లక్షలు ఇచ్చి వారి ఖాళీ స్థలాల్లో ఇళ్లను నిర్మించి ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో ఓర్సు శ్రీరాములు, ఉయ్యాల లింగస్వామి, కోనేటి యాదయ్య, పాలడుగు సందీప్, వరికుప్పల భిక్షపతి, రూపని ఇద్దయ్య, వరికుప్పల నరేందర్, రూపని రామచంద్రయ్య, పల్లపు రాజశేఖర్, పల్లపు వెంకన్న, రూపని వెంకటయ్య, ఓర్సు లక్ష్మయ్య, ఓర్సు లింగయ్య, దండుగుల సమ్మయ్య, శివరాత్రి సమ్మయ్య, దుండుగుల శివరంజన్, బొంత ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రిలో భక్తుల ఫిర్యాదుతో తూనికల కొలతలు అధికారులు తనిఖీలు

## -ఎమ్మార్పీ రేట్ల కంటే ఎక్కువ ధరకు అమ్ముతున్న రెండు దుకాణాలపై కేసు నమోదు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

ఎన్.సంజయ్ కృష్ణ జిల్లా లీగల్ మెట్రోలజీ అధికారి తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి ఆలయ పరిధిలో ఉన్నటువంటి దుకాణదారులు వాటర్ బాటిళ్ళను ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ ధఋలకు విక్రయిస్తున్నట్టు జిల్ల లీగల్ మెట్రాలజీ అధికారులకు ఆన్‌లైన్‌లో కంప్లైంట్ రావడంతో అధికారులు స్పందించారు. కొండపైన, కొండ కింద నిర్వహిస్తున్నటువంటి దుకాణాలలో అధికారులు స్వయంగా వెళ్ళి సామాన్య భక్తుల లాగే వాటర్ బాటిళ్ళను కొనగా అక్కడ దుకాణదారులు ఒక వాటర్ బాటిల్ ధర ఎమ్మార్పీ ప్రకారం రూ.20 అమ్మాల్సిన బాటిల్‌ను రూ.25లకు అమ్మారని తెలిపారు. ఏ దుకాణ దారులైతే ఎక్కువ ధరకు వాటర్ బాటిలను అమ్మారు వారి దుకాణాలపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు అయిన దుకాణాలు కొండ పైన బస్టాండ్ పరిధిలో ఒక దుకాణం, కొండ కింద పుష్కరిణి వద్ద ఒక దుకాణంగా తెలిపారు. కేసు నమోదైన ఈ రెండు దుకాణాలను వర్తక సంఘం వారు నడుపుతున్నట్టుగా అదికారులు తెలిపారు.




# యాదాద్రీశుని సేవలో ప్రముఖులు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని మంగళవారం అనేక మంది ప్రముఖులు దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అధికారులు, అర్చకులు దేవస్థాన మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. ఆలయ అధికారులు శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. శ్రీస్వామి వారిని దర్శించుకున్న వారిలో ఎంవోసీ జాయింట్ సెక్రటరి డా.అమర్‌ప్రీత్ దుగ్గల్, ఎంవోఈ డిప్యూటీ సెక్రటరి ఎం.ఎస్. సుధమీనా, ఎంవోసీ సీనియర్ కన్సల్టెంట్ ఇంద్రజీత్‌వత్స, తెలంగాణ ఎడ్యూకేషన్ సెక్రటరి కరుణవకటి, తెలంగాణ డీఎస్ఈ అండ్ ఈవో ఎస్‌పీడీ ఏ.శ్రీదేవసేన, సమగ్ర శిక్ష జాయింట్ డైరెక్టర్ బీ.వెంకట నర్సమ్మ, సమగ్ర శిక్ష స్టేట్ ప్లానింగ్ కో.ఆర్డినేటర్ ఎం.చంద్రశేఖర్, సమగ్ర శిక్ష స్టేట్ టెక్నికల్ ఇంజనీర్ జీ.దుర్గాప్రసాద్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, డీఈవో, యాదగిరిగుట్ట ఎంఈవోలు ఉన్నారు.



# భావితరాలకు పోషకాహారం అందాలంటే చిరుధాన్యాలు శరణ్యం

తుర్కపల్లి ప్రభాతవార్త:

భావితరాలకు పోషకాహారం అందాలంటే చిరుధాన్యాలు శరణ్యమని యాదగిరిగుట్ట డివిజన్ ఏడిఏ అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ పద్మావతి తెలిపారు. మంగళవారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పరిధిలో స్థానిక రైతునేస్తం పరస్పర సహాయక సహకార పొదుపు పరరపతి సంఘం లిమిటెడ్ అరుణ్ తేజ ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసిన నాలుగవ వార్షిక మహాసభలో ఆమె పాల్గొని మాట్లాడుతూ.. పిలుపు సంస్థ ప్రమోట్ చేసిన రైతు నేస్తం సహకార సంఘంలోని 423 మంది రైతులలో అత్యధికంగా మహిళా రైతులే అవ్వటం చాలా ఆనందదాయకం అని అన్నారు. మండల వ్యవసాయ అధికారి దుర్గేశ్వరి మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా పిలుపు సంస్థతో అనుబంధం ఉందని వ్యవసాయ అభివృద్ధిలో పరస్పరం సహకరించుకుంటామని తెలిపారు. రైతు నేస్తం అధ్యక్షురాలు ఐనాల చైతన్య మాట్లాడుతూ.. కుటుంబం యొక్క ఆహారం గురించి మహిళలే ఎక్కువగా ఆలోచిస్తారు. కానీ ఏ పంటలు వెయ్యాలనే నిర్ణయం మగవారు చేయటం వల్ల పోషకాహారాన్ని కుటుంబానికి అందించలేకపోతున్నామని తెలిపారు. దీనికోసం రైతు నేస్తంలోని మహిళా రైతులందరూ పంటలు చేసే నిర్ణయం మన చేతిలోకి తీసుకోవాలని తెలిపారు. అరుణ్ తేజ ప్రకృతి వ్యవసాయ క్షేత్రం యజమాని ద్యాగల రవీందర్ మాట్లాడుతూ.. రైతు నేస్తంలో రైతులందరికీ ప్రకృతి వ్యవసాయంలోని మెలుకువలను రైతు నేస్తం డైరెక్టర్‌గా నేర్పించే బాధ్యతలు తీసుకుంటానని తెలిపారు. ఈ సమావేశంలో పిలుపు సంస్థ వ్యవస్థాపకులు మోగు జనార్ధన్, బోర్డు డైరెక్టర్ రమ్య, పెంటమ్మ, రైతు నేస్తం కో ఆర్డినేటర్ కృష్ణ, పిలుపు సిబ్బంది మంగమ్మ, కరుణాకర్, సర్వ భారతి, మేనేజర్ లక్ష్మి, కిసాన్ మిత్రా హెల్ప్ లైన్ కొండల్ అరుణ్ తేజ నిర్వాహకులు సుధాకర్, వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు పాల్గొన్నారు. సమావేశ అనంతరం చిరుధాన్యాల ఆహారం అయినా జొన్నరొట్టె, కొర్ర కిచిడి, బహురూ పిబియంతో చేసిన వంటలను అందరికీ వడ్డించారు.




# మాసిరెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

వలిగొండ ప్రభాతవార్త:

గడ్డం మాసిరెడ్డి మృతితో కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని డిసిసి అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఏదుళ్లగూడెంకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గడ్డం మాసిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో మృతుని అంత్యక్రియల్లో ఆయన పాల్గొని మృతదేహంపై పూలమాలవేసి నివాళులు అర్పించి మాట్లాడుతూ.. మాసిరెడ్డి సీనియర్ నాయకుడు అని, ఆయన పార్టీకి ఎంతో సేవచేసాడని, ఆయన మృతి పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, బడుగు సత్యనారాయణ, తుమ్మల నర్సయ్య, కందాల రామకృష్ణరెడ్డి, ఉలిప్ మల్లేశం, వెంకట్‌రెడ్డి, పాశం సతిరెడ్డి, పల్లెర్ల సుధాకర్, శ్రీకాంత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీవిష్ణు సహస్రనామ పారాయణం

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :




యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా విష్ణు సహస్రనామ పారాయణం పూజా కార్యక్రమాన్ని యాదాద్రి ఆలయ అర్చకులు, వేదపండితులు వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించిన భక్తజనం పునీతలయ్యారు.

# పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

భూధాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డీఈఓకి సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు మాట్లాడుతూ.. గత విద్యా సంవత్సరం పెండింగ్ బిల్లులు సెప్టెంబర్ నుండి ఇంతవరకు చెల్లించలేదని, మధ్యాహ్న భోజన కార్మికులు బిల్లులు రాక ఇంట్లో వస్తువులను కుదువ పెట్టి అప్పుచేసి వంట చేస్తున్నారని, గత విద్యాసంవత్సరం బిల్లులే ఇప్పటివరకు రాక అనేక ఇబ్బందులు పడుతూ అప్పులు చేస్తూ వంటలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. వారికి కనీస వేతనం రూ.18వేలు ప్రభుత్వమే ప్రకటించి ఇవ్వాలని వారికి ఈఎస్ఇ పీఎఫ్ సౌకర్యాలు కూడా ప్రభుత్వమే కల్పించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బల్లరి వెంకటమ్మా, పద్మ, జ్యోతి, అమృత, అంజమ్మ, సలమ్మ, శివమ్మా తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన గట్టు తేజస్వి నిఖిల్

తుర్కపల్లి ప్రభాతవార్త:



మండలంలోని ముల్కలపల్లి గ్రామానికి చెందిన భూక్య లక్ష్మికి ఆరోగ్య పరిస్థితి బాగలేకపోవడంతో వారి కుటుంబానికి రూ.5వేలు ఆర్ధిక సహాయాన్ని బిఆర్ఎస్ యువ నాయకులు గట్టు తేజస్వి నిఖిల్ మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ మాజీ సర్పంచ్ హరినాయక్, ఉపసర్పంచ్ సీతారాజు, మండల పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ రాసాల ఐలేష్ యాదవ్, గ్రామశాఖ అధ్యక్షులు గుండెబోయిన మల్లేష్ యాదవ్, కసిరబోయిన కనకరాజు యాదవ్, సిలువేరు పరశురాము, మహేష్, నరేష్, వేణుగోపాల్, తునికి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్ జన్మదిన

సూర్యాపేట టౌన్, జూన్ 13 (ప్రభాతవార్త)

రాజ్యసభ సభ్యులు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్యయాదవ్ జన్మదిన వేడుకలను మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, కోదాడ, హుజూర్‌నగర్, తుంగతుర్తి ఎమ్మెల్యేలు బొల్లం మల్లయ్యయాదవ్, శానంపూడి సైదిరెడ్డి, గాదరి కిషోర్‌కుమార్‌లు ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి ఆయనతో కేక్ కట్ చేయించారు. అదే విధంగా బడుగుల లింగయ్యయాదవ్ జన్మదినం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో 300 మంది రోగులకు అల్పాహారం పంపిణీ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్ జన్మదినం సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వేడుకలను



ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్డా వద్ద కూలీల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమాల్లో రాచర్ల కమలాకర్, బడుగుల యశ్వంత్, దేవిరెడ్డి రవీందర్‌రెడ్డి, పైడిమర్రి కేశవులు బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు, గుడిపూడి వెంకటేశ్వరరావు, వెంకన్న, నాగేశ్వరరావు, అంజయ్య, వెంకటరమణ, నర్సయ్య, జాషువా, జానకిరాములు, ఎడ్ల అంజయ్య, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా పర్యటనను జయప్రదం చేయాలి

తిరుమలగిరి 13 (ప్రభాతవార్త)

ఈ నెల 15న ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగే అమిత్ షా పర్యటనను భారీ ఎత్తున జయప్రదం చేయాలని ఇబ్రహింపట్నం బిజెపి ఇన్‌చార్జి, తుంగతుర్తి నియోజకవర్గ ఖమ్మం సభ పర్యవేక్షణ ఇన్‌చార్జి కొత్త అశోక్ కోరారు. మంగళవారం తిరుమలగిరి మండలకేంద్రంలోని బిజెపి కార్యాలయంలో తుంగతుర్తి నియోజకవర్గ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి ప్రజలను చైతన్యపరచడానికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఖమ్మంలో జరిగే పర్యటనలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గం నుండి 12 వేల మందిని ఖమ్మం సభకు సమీకరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పేరాల పూలమ్మ, మల్లెపాక సాయిబాబా, దీనదయాళ్, వేల్పుల బంగారురాజు, చిర్రబోయిన



హనుమంతు, భూతం సాగర్, కూరకుల వెంకన్న, నాగు వెంకన్న, శంకర్, చిరంజీవి, బాలకృష్ణ, కూర శంకర్, నాగయ్య, జిన్నా, అశ్విన్, సత్తయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఈవిఎం యంత్రాల ఎఫ్ఎల్‌సి నిర్వహణ

ప్రభాతవార్త, సూర్యాపేట



జిల్లాలో పారదర్శకంగా ఈవిఎం ఎఫ్ఎల్‌సి(ఫస్ట్ లెవల్ చెకింగ్)ని ఈసీఐఎల్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న ఈవిఎం ఫస్ట్ లెవల్ చెకింగ్‌ను ఆయన పరిశీలించారు. జిల్లాకు వచ్చిన ఈవిఎంలలోని బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివిప్యాట్‌ల పనితీరు పరిశీలిస్తున్నామన్నారు. ఫస్ట్ లెవల్ చెకింగ్ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేపడుతున్నామన్నారు. ప్రతి రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు రాజకీయ పక్షాల ప్రతినిధుల సమక్షంలో పరిశీలన జరుగుతుందన్నారు. యంత్రాలపై ఎలాంటటి అనుమానాలు లేకుండా ప్రక్రియ జరుగుతుందన్నారు. ఈవిఎంల పనితీరుపై ఎలాంటి అనుమానాలున్నా రాజకీయ పార్టీల ప్రతినిధులు వెంటనే తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, సూర్యాపేట రెవిన్యూ డివిజన్ అధికారి రాజేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు పిల్లలతో తల్లి అదృశ్యం

శాలిగౌరారం 13 (ప్రభాతవార్త)



తల్లి మందలించిందని కూతురు తన ముగ్గురు పిల్లలతో అదృశ్యమైన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్ఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం శాలిగౌరారం గ్రామపంచాయతీ పరిధిలోని బాలిశెట్టిగూడెంకు చెందిన తాటిపాముల శంకరయ్య-పాపమ్మ దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమార్తె సౌజన్యను హైదరాబాద్‌కు చెందిన మల్లెపాక దిలీప్‌కు ఇచ్చి తొమ్మిదేళ్ల క్రితం వివాహం జరిపించారు. ప్రస్తుతం ఈ దంపతులకు మనశ్రీ, మోగనాథ్, పాండు సంతానం. 9 నెలల క్రితం భర్తతో గొడవపడిన సౌజన్య ముగ్గురు పిల్లలతో వచ్చి తల్లి వద్దనే ఉంటుంది. ఈ క్రమంలో ఆదివారం రాత్రి తల్లీబిడ్డలు మాట్లాడుకునే క్రమంలో భర్త వద్దకు వెళ్లాలని కుమార్తె సౌజన్యకు తల్లి పాపమ్మ సూచిస్తూ మందలించింది. ఈ క్రమంలో తల్లీకూతుళ్ల మధ్య స్వల్ప వివాదం జరిగింది. సోమవారం పాపమ్మ ఉపాధిహామీ పనులకు వెళ్లగా సౌజన్య తన ముగ్గురు పిల్లలను తీసుకొని ఇంటి నుండి వెళ్లిపోయింది. సాయంత్రం ఇంటికి వచ్చిన పాపమ్మ కుమార్తె కనిపించకపోవడంతో అల్లుడు, బంధువులకు ఫోన్ చేసి ఆరా తీసిన ఆచూకి లభించలేదు. దీంతో పాపమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు.

## కాంగ్రెస్ గిరిజన పాదయాత్రను విజయవంతం చేయాలి

పెద్దవూర, జూన్ 13 (ప్రభాతవార్త):

నాగార్జునసాగర్ నియోజకవర్గంలో నేటి నుంచి ఈనెల 30 వరకు గిరిజనతండాల్లో ప్రారంభమయ్యే కాంగ్రెస్ గిరిజన పాదయాత్రను విజయవంతం చేయాలని పిసిసి డెలిగేట్ మెంబర్ కర్నాటి లింగారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలో కాంగ్రెస్ గిరిజన చైతన్య యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో మాజీ మంత్రి జానారెడ్డి చేసిన అభివృద్ధి తప్ప గత తొమ్మిదేళ్లలో జరిగింది ఏమిలేదని విమర్శించారు. ఈ పాదయాత్ర గేమ్యానాయక్ తండాలో ప్రారంభమై మండలంలో 22తండాలు, నియోజకవర్గంలో 90గిరిజన తండాల్లో పాదయాత్ర కొనసాగుతుందని తెలిపారు. మంగళవారం గేమ్యానాయక్ తండా, జాగ్రతండా, ఉట్లపల్లి, కోమటికుంటతండా, బాసోనిబావితండా జయరాంతండాలో పాదయాత్ర ఉంటుందని తెలిపారు. ఈ యాత్రలో ఎన్ఎస్‌యుఐ, కాంగ్రెస్ యూత్ నాయకులు, ఎస్‌టి, ఎస్‌సి, మైనార్టీ, బిసిసెల్‌నాయకులు కాంగ్రెస్ గిరిజన జనచైతన్య యాత్రను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపిపి రమావత్ శంకర్‌నాయక్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్, చింతల చంద్రారెడ్డి, పెద్దవూర మండలాధ్యక్షులు, పబ్బు యాదగిరి, వినయ్‌రెడ్డి, తుమ్మల హన్మంత్‌రెడ్డి, బైకాని లక్ష్మయ్య, రంజాన్, శివ, ఈద వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళ సంక్షేమ దినోత్సవం

మేళ్ళచెరువు జూన్ 13 (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల కార్యక్రమాలలో భాగంగా మండలకేంద్రమైన మేళ్ళచెరువులో, అన్ని గ్రామాలలో మంగళవారం మహిళ సంక్షేమ దినోత్సవం, మహిళ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమాలు, ముగ్గుల పోటీలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఎంపిడివో మహ్మద్ ఇసాక్‌హుస్సేన్, ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు, సర్పంచ్ వందిళ్లపల్లి శంకరరెడ్డి, ఇర్ల నారాయణరెడ్డి, అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రభుత్వ సిబ్బంది, అధికసంఖ్యలో మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## వైభవంగా హనుమాచాలీసా పారాయణములు

మేళ్ళచెరువు జూన్ 13 (ప్రభాతవార్త)

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా హనుమాచాలీసా పారాయణములు, సింధూరంతో అలంకరణ, తమలపాకులతో అర్చనలు, అభిషేకములు, హారతులు, భజనలు, గుడిపేలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ శెట్టి రాజకుమార్, సుదర్శనం మోహనకృష్ణమాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి ఎమ్మెల్యే సన్మానం

తిరుమలగిరి సాగర్, జూన్ 13, (ప్రభాతవార్త):



నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని నేతాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన మాండన్ రోజా పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను ఎమ్మెల్యే నోముల భగత్ సన్మానించారు. మంగళవారం నిడమనూరులోని బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో విద్యార్థినికి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ప్రతి విద్యార్థి మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ రామచంద్రనాయక్, అడిషనల్ కలెక్టర్ కుష్బూగుప్తా, ఐసీడీఎస్ సీడీపీవో పద్మావతి, స్పెషల్ నోడల్ ఆఫీసర్ రాజ్‌కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పానుగోతు సైదానాయక్, గ్రామ సర్పంచ్ బాసిరెడ్డికుమారి, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

జాజిరెడ్డిగూడెం 13 (ప్రభాతవార్త)



జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. రెండవ రోజు గణపతి పూజ, జలాధివాసం, దాన్యాధివాసం, ధ్వజస్తంభమునకు జలాధివాసం(నీళ్ల పోయుట) ఆవహిత దేవత మూల మంత్ర హోమాలు నిర్వహించారు. అనంతరం 2000 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దానం సుజాత యాదగిరి, ఉప సర్పంచ్ కేసాని రామనర్సయ్య, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్‌నగర్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జ్‌గా సరికొప్పుల నాగేశ్వరరావు

నేరేడుచర్లటౌన్ జూన్ 13 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్ జ్గా నేరేడుచర్ల మున్సిపాల్టీకి చెందిన సరికొప్పుల నాగేశ్వరరావును నియమిస్తూ జనసేన పార్టీ అధ్ యక్షులు పవన్‌కళ్యాణ్ నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సరికొపు ్పల నాగేశ్వరరావు మాట్లాడుతూ నియోజకవర ్గ ఇంఛార్జ్‌గా బాధ్యతలు అప్పజెప్పడం చాలా ఆనందంగా ఉందన్నారు. జనసేన పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కృషి చేస్తానన్నారు. జనసేన పార్టీ బలమైన శక్తిగా మారుతుందని, జనసేన భావజాలానికి ఆకర్షితులైన యువత ప్రతి గ్రామంలో ఉన్నారని, ఆ భావాన్ని పట్టుకునే ముందుకు వెళ్లి ప్రతి గ్రామంలో జనసేన పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని, సామాన్య ప్రజలు, యువత జనసేనపార్టీకి బలం అని తెలిపారు. సామాన్య కుటుంబం నుండి వచ్చిన తనకు హుజూర్‌నగర్ జనసేన పార్టీ ఇంఛార్జ్ బాధ్యత ఇచ్చి నన్ను ప్రోత్సహించిన జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌కు, ఉపాధ్యక్షులు మహేందర్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఇంఛార్ జ్ శంకర్‌గౌడ్, రామ్ తాళ్లూరి, మేకల సతీష్‌రెడ్డి, హుజూర్‌నగర్ జన సైనికులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



## గజ్జెల చిననర్సిరెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ కోటిరెడ్డి

హాలియా, ప్రభాతవార్త. జూన్ 13:



హాలియా మున్సిపాలిటీ గంగారెడ్డినగర్ వద్ద ఉన్న ఎస్అర్ గార్డెన్స్‌లో నిర్వహించిన తిరుమలగిరి(సాగర్) మండలం తెట్టెకుంట గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు గజ్జెల జనార్ధన్‌రెడ్డి తండ్రి గజ్జెల చిననర్సిరెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి మంగళవారం పాల్గొన్నారు. ఈసందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అయన వెంట అల్వాల ఎంపీటీసీ ముఖ్య సలహాదారులు చిట్టెపు రాఘవరెడ్డి, శేఖర్‌రెడ్డి, సజ్జల రఘుపతిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, గజ్జెల గోపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, రవీందర్‌రెడ్డి, సంజీవప్ప, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గిరిజన పాదయాత్రను విజయవంతం చేయాలి

పెద్దవూర, జూన్ 13 ప్రభాతవార్త:

నాగార్జునసాగర్ నియోజకవర్గంలో నేటి నుంచి ఈనెల 30 వరకు గిరిజనతండాల్లో ప్రారంభమయ్యే కాంగ్రెస్ గిరిజన పాదయాత్రను విజయవంతం చేయాలని పిసిసి డిలిగేట్ మెంబర్ కర్నాటి లింగారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలో కాంగ్రెస్ గిరిజన చైతన్య యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో మాజీ మంత్రి జానారెడ్డి చేసిన అభివృద్ధి తప్ప గత తొమ్మిదేళ్లలో జరిగింది ఏమిలేదని విమరి ్శంచారు. ఈ పాదయాత్ర గేమా ్యనాయక్ తండాలో ప్రారంభమై మండలంలో 22తంగాలు, నియోజకవర్గంలో 90గిరిజన తండాల్లో పాదయాత్ర కొనసాగుతుందని తెలిపారు. మంగళవారం గేమ్యానాయక్ తండా, జాగ్రతండా, ఉట్లపల్లి, కోమటికుంటతండా, బాసోనిబావితండా జయరాంతండాలో పాదయాత్ర ఉంటుందని తెలిపారు. ఈ యాత్రలో ఎన్ఎస్‌యుఐ, కాంగ్రెస్ యూత్ నాయకులు, ఎస్‌టి, ఎస్‌సి, మైనార్టీ, బిసిసెల్‌నాయకులు కాంగ్రెస్ గిరిజన జనచైతన్య యాత్రను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపిపి రమావత్ శంకర్‌నాయక్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్, చింతల చంద్రారెడ్డి, పెద్దవూర మండలాధ్యక్షులు, పబ్బు యాదగిరి, వినయ్‌రెడ్డి, తుమ్మల హన్మంత్‌రెడ్డి, బైకాని లక్ష్మయ్య, రంజాన్, శివ, ఈద వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## బడుగుల లింగయ్యయాదవ్ జన్మదనం

హాలియా, ప్రభాతవార్త. జూన్ 13:



రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్ జన్మదినాన్ని ఎమ్మెల్యే నోముల భగత్ సూచన మేరకు మాలియా బీఅర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్‌ను కట్ చేసి బడుగుల లింగయ్యయాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. తెలియజేశారు. కార్యక్రమంలో హాలియా మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, ఎన్నమల్ల సత్యం, దొరేపల్లి వెంకటేశ్వర్లు, దుండిగల శ్రీను, మార్కెట్ డైరెక్టర్ ఉడుతూరి శ్రీనివాస్‌రెడ్డి, చేగొండి కృష్ణ, కౌన్సిలర్ ప్రసాద్‌నాయక్, కాట్నం నాగరాజు, అవుల సైదయ్య, రాయనబోయిన రామలింగం, బ్రహ్మాచారి, కడారి సైదులు, రావుల లింగయ్య, కొంగరి రమణయ్య, బొమ్మిశెట్టి అంజనేయులు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

చిట్యాల రూరల్, జూన్ 13 ప్రభాతవార్త

ఇళ్లు లేని అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్లు ఇవ్వాలని టిడిపి మాజీ మండల అధ్యక్షుడు మహ్మద్ జహంగీర్, మాజీ వార్డు సభ్యురాలు ఫాతిమాబేగం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలోని పేదలంరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నాడు తెలుగుదేశం పార్టీ హయాంలో కొనుగోలు చేసిన భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, అధికార పార్టీకి చెందిన వారికే ఇళ్ల పట్టాలు ఇచ్చారని ఆరోపించారు. రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని లేని పక్షంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పొలిమెర ఊషయ్య, లోడె యాదయ్య, సావిత్రమ్మ, దేశపాక శ్రీరాములు, హెచ్చు మారయ్య, పొలిమెర ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎంపిడివో కార్యాలయానికి చేరిన పారిశుద్ధ్య సిబ్బందికి పంపిణీ చేసే సామాగ్రి

నేరేడుచర్లటౌన్ జూన్ 13 ప్రభాతవార్త



తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈనెల 15న నిర్వహించే పల్లె ప్రగతి కార య్రక్రమంలో పారిశుద్ధ ్య సిబ్బం దికి పంపిణీ చేయనున్న సామాగ్రి మంగళవారం మండల పరిషత్ కార్యాలయానికి చేరాయి. మండలంలోని 17 గ్రామ పంచాయితీలలో 61మంది పారిశుద్ధ్య సిబ ్బంది ఉండగా వారందరికీ హెలె ్మట్, రెండు జతల దుస్తులు,యాప్రాన్, గ్లౌజులు, బూట్లు పంపిణీ చేయనున్నట్లు ఈవోఆర్‌డి విజయలక్ష్మి తెలిపారు. ఈ కార య్రక్రమంలో పెంచికల్ దిన్నె, కల్లూరు సర్పంచ్‌లు సుంకర వాణి శ్రీరామ్మూర్తి, పల్లెపంగ నాగరాజులు ఉన్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు

ఆలేరు, జూన్ 13, ప్రభాతవార్త:



ఆలేరు మున్సిపల్ 6వ వార్డు బహదూర్ పేటకు చెందిన బీఆర్ఎస్ పార్టీ యూత్ అద్యక్షులు పల్లె మహేష్‌గౌడ్ జన్మదిన వేడుకలు పట్టణ సెక్రటరీ జనరల్ కుండే సంపత్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున విద్యార్థి విభాగ విభజన నాయకులు పెద్ద ఎత్తున కేకులు కట్‌చేసి శాలువాలతో సన్మానం చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం జన్మదిన సందర్భంగా క్రీడాకారులకు క్రికెట్ కిట్టు, వాలీబాల్ కిట్టును బహుకరణ చేశారు. ఈ సందర్భంగా మహేస్ మాట్లాడుతూ నాకు వాట్సాప్ ద్వారా ట్విట్టర్ ద్వారా ఫేస్‌బుక్ ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ రాయపురం నర్సింహులు, వార్డు అద్యక్షులు వస్పరి బాలయ్య, కుల్ల వెంకటేష్, సిద్దుల, వట్టిపల్లి శ్రీనివాస్, రాజు, కుళ్ల జహంగీర్, సంగి నాగరాజు, పుల శ్రవణ్, లక్కాకుల మహేస్, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ మహిళ ఉద్యోగిగా శ్రావణి

నూతనకల్ 13 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని తుంగతుర్తి నియోజకవర్గస్థాయి మహిళ సంక్షేమ దినోత్సవం సందర్భంగా తాళ్ల సింగారం వ్యవసాయ విస్తరణ అధికారి శ్రావణిని ఉత్తమ మహిళ ఉద్యోగిగా ప్రశంస పత్రాన్ని షీల్డ్‌ను తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ మహిళ ఉద్యోగిగా శ్రావణికి అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# ఉత్తమ సేవలందించిన మహిళలకు ఘన సన్మానం

## మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

*మిర్యాలగూడ క్రైం, జూన్ 13 ప్రభాతవార్త*

మహిళాభివృద్ధి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని శ్రీమన్నారాయణఫంక్షన్‌హాల్‌లో తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ హయాంలోనే మహిళల సంక్షేమానికి పలు పథకాలు ప్రవేశపెట్టివారి అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. అంగన్‌వాడీ టీచర్లకు అయాలకు జీతం 300 శాతం పెరిగిందన్నారు. ఇంటి స్థలం ఉన్న వారికి గృహలక్ష్మిపథకం ద్వారా మూడులక్షలు ప్రభుత్వం అందజేయనున్నట్లు తెలిపారు. స్త్రీశక్తి చాలా గొప్పదని, మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. సర్పంచ్, ఎంపిటిసిలు, ఎంపిపి, జడ్‌పిటిసి, మున్సిపల్ కౌన్సిలర్లు 50శాతం మహిళలకు రిజర్వేషన్ తెలంగాణ రాక ముందు తెలంగాణ రాష్ట్రం అవిర్భవించిన తర్వాత రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిపై ప్రతి ఒక్కరూ పరిశీలన చేసుకోవాలన్నారు. మిర్యాలగూడ అర్డీఓ చెన్నయ్య మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తుందన్నారు. అనంతరం 220 స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ రుణాల కింద రూ.24 కోట్ల 56లక్షల రూపాయల విలువ గల చెక్కులను 237 స్వయం సహాయ సంఘాలకు శ్రీనిధి ద్వారా 1 కోటి 12 లక్షల రూపాయల విలువగల చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే భాస్కర్‌రావు చేతుల మీదుగా ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి అందజేశారు. మున్సిపల్ డిఈ సాయిలక్ష్మి, షీటీమ్ ఎఎస్ఐ తబిత, అశ, అంగవాడి, మున్సిపల్, పారిశుద్ధ్య కార్మికులు, వివిధశాఖల మహిళా అధికార సిబ్బందిలను ఉత్తమ సేవలందించినందుకు గాను ఎమ్మెల్యే అధ్వర్యంలో శాలువాలు కప్పి





మెమోంటోలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు, ఎంపిపిలు నూకల సరళహన్మంతరెడ్డి, బాలాజీనాయక్, నందినిరవితేజ, శ్రీవిద్య, డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ కేసా రవి, కమిషనర్ రవీంద్రసాగర్, ఎంపిడిఓలు గార్లపాటి జ్యోతిలక్ష్మి, అజ్మారా దేవిక, జానయ్య, జితేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌నగర్ సర్పంచ్ బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), కౌన్సిలర్లు కుర్రా చైతన్యకోటేశ్వర్‌రావు, అ మృతం దుర్గాసత్యం, నాయకులు బాబయ్య, బిఅర్ఎస్ పట్టణ అధికారప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా అభ్యున్నతిలో దేశంలోనే తెలంగాణ ముందంజ -ఎమ్మెల్యే

*ఆత్మకూరు(ఎం),ప్రభాతవార్త :*

మహిళా అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉంటూ ఆదర్శంగా నిలుస్తుందని ప్రభుత్వ విఫ్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ అవతరణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా నియోజకవర్గ మహిళా సంక్షేమ దినోత్సవాన్ని మండలం కేంద్రంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి ఆమెమాట్లాడుతూ .. మహిళలకు అన్ని రంగాలలో అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆరోగ్యలక్ష్మి, షీ టీమ్స్, వడ్డీలేని రుణాలు, అభివృద్ధి చెందిన ఆరోగ్య సదుపాయాలను కల్పిస్తుందన్నారు. మహిళలు





ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజం కూడా ఆరోగ్య వంతంగా ఉంటుందని ఆమె అన్నారు. ఇతర రాష్ట్రాలలో లేని విధంగా మహిళలకు 50 శాతం రిజర్వేషన్‌లు కల్పించిందన్నారు. మహిళలకు ఆర్థిక చేయూతనిచ్చేందుకు మహిళా సంఘాలకు రుణాలను మంజూరు చేస్తుందన్నారు. మహిళల ఆరోగ్యం కోసం న్యూట్రిషన్ కిట్లు, మహిళ చదువుల కోసం డిగ్రీ వరకు 509 గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసినట్లు తెలియజేసినట్లు, ఈ కార్యక్రమంలో వడ్డీ లేని రుణాల కింద పావుల వడ్డీ కోసం ఆత్మకూరు, మోటకొండూర్ మండలాలకు సుమారు రూ.5కోట్ల చెక్కులను మహిళా సంఘాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ తండా మంగమ్మశ్రీశైలం, జడ్పీటీసీ కే.నరేందర్‌గుప్తా, సర్పంచ్ ఎంపీటీసీలు జే.నగేష్, ఎంపీటీసీ యాస కవితాఇంద్రారెడ్డి, శిశు సంక్షేమ శాఖ అధికారి జోష్న, డీఆర్‌డీవో నాగిరెడ్డి, డీపీవో సునంద, తహసిల్దార్ ఎం.జయమ్మ, ఎంపీడీవో బి.యాదగిరి, వివిధ మండలాల జడ్పీటీసీలు, ఎంపీపీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలు సరఫరా చేసి బ్యాంకు రుణాలను మాఫీ చేయాలి

*భువనగిరి, ప్రభాతవార్త :*

వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు అవసరమైనటువంటి నాణ్యమైన విత్తనాలను ఎరువులను సబ్సీడీపైన ఇచ్చి ఏకకాలంలో బ్యాంకు రుణాలను మాఫీ చేయాలని అఖిలభారత రైతు కూలీ సంఘం డిమాండ్ చేసింది. రైతులను అన్ని రకాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడాల భిక్షపతి, జిల్లా అధ్యక్షులు కళ్ళెపు అడవయ్య ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్ కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భిక్షపతి మాట్లాడుతూ .. అతివృష్టికి అనావృష్టికి వడగాళ్ళవానకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని ధాన్యానికి మద్దతు ధరలు ప్రకటించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) ఎం.డీ.డివిజన్ కార్దయర్శి ఇక్కుర్తి సహదేవ్, టంగుటూరు సర్పంచ్ కట్ట సమరసింహారెడ్డి, ప్రజాసంఘాల నాయకులు




మామిడాల బాల మల్లేష్, నేరేడు స్వామి, ఎలగంలు సిద్ధులు, రాందాస్, ఋషి, శ్రీశైలం, ఇక్కుర్తి సిద్ధులు, నవీన్, పంజాల మురళి, పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు బీర్ల ఐలయ్య పరామర్శ

*ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:*



మండలంలోని ఉప్పలపహాడ్ గ్రామం సర్పంచ్ ఆకుల సరిత తల్లి, పంజాల ఆగయ్య, పోతిరెడ్డిపల్లి గ్రామం నాగుల ఆనందం, తిమ్మాపురం గ్రామంలోని మాజీ సర్పంచ్ సీనియర్ పాత్రికేయులు నోముల నర్సిరెడ్డి తల్లి మృతి చెందడంతో వారి పార్ధీవ దేహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య మృతుల కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి వెంట ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి కందడి అనంతరెడ్డి, వర్కింద్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు, పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు జన్నాయికోడే నగేష్, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు మర్యాల వెంకటేశ్వర్లు, తిమ్మాపురం సర్పంచు రాంరెడ్డి, నాయకులు కట్టెకోల హన్మంతు గౌడ్, బత్తిని ఉప్పలయ్య, ఎడమ మోహన్‌రెడ్డి, లోడి యాదగిరి, గుండెగాని ఐలయ్య, కడకంచి రామనర్సయ్య, కుమార్, తొలుపునూరి అంజయ్య, తీగల అశోక్, గుద్దేటి ఎల్లయ్య, సత్యనారాయణ, కోరే మల్లేశం, లోడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బడుగుల లింగయ్య యాదవ్ జన్మదిన వేడుకలు

*ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:*



మండలంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రాజ్యసభ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ జన్మదిన వేడుకలను యాదవ సంఘం జిల్లా నాయకులు, బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు భాషబోయిన ఉప్పలయ్య యాదవ్, రైతుబంధు డైరెక్టర్ కోరే బిక్షపతి కురుమ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు లాగ్గాని రమేష్, కొరిటికల్ సర్పంచ్ కోల సత్తయ్య, పట్టణ అధ్యక్షులు కోరే వెంకన్న, బిఆర్ఎస్వీ మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, బీఆర్ఎస్వీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నాతి మల్లికార్జున్, బిఆర్ఎస్వీ పట్టణ అధ్యక్షులు గడ్డం సతీష్ గౌడ్, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి దుంప పరుశురాములు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లెల పర్వతాలు, గొట్టేటి శ్రీను, నాతి రాజు గౌడ్, మజ్జిక రాంబాబు, చిక్కిరి రవి, పల్సమ్ నర్సయ్య, కావాటి స్వామి, ఎలిమినేటి ఎల్లందర్, కన్నెబోయిన రాజేశ్వర్, బాషబోయిన యాదగిరి, మేకల నర్సింహ, బోళ్ల మత్యాగిరి, ఉప్పల విశ్వనాధం, ఉప్పల మహేష్, అంబోజు సత్తయ్య, మజ్జిక మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఉపసర్పంచ్ అండాలు మృతికి సీపీఎం నేతల నివాళి

చిట్యాల రూరల్, జూన్ 13 (ప్రభాతవార్త)

చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామ మాజీ ఉపసర్పంచ్, సీపీఎం సీనియర్ నాయకురాలు కొత్త అండాలు అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు పార్టీ శ్రేణులతో కలిసి మృతదేహాన్ని సందర్శించి పార్టీ జెండాను కప్పి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం వారు మాట్లాడుతూ అండాలు అకాల మరణం సీపీఎం పార్టీకి తీరని లోటు అన్నారు. గ్రామంలో వ్యవసాయ కూలీ పోరాటంలో ఆమె కీలకపాత్ర పోషించారని ఆమె చేసిన సేవలను కొనియాడారు. అనంతరం జరిగిన అంత్యక్రియల్లో పాల్గొన్నారు. మాజీ సర్ప ంచ్ గోపగోని ధనుంజయ, సీపీఎం మండల నాయకులు లదే



రాములు, వివిధ ప్రజా సంఘాల నాయకులు బుంగపట్ల తిమ్మయ్య, లోడే విష్ణుమూర్తి, పబ్బతిరెడ్డి భిక్షంరెడ్డి, మర్రి నాగిరెడ్డి, సిలివేరు నర్సింహ, రాచమల్ల జానయ్య, కాటం రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌వోసి చెక్కు అందజేత

చిట్యాల, జూన్ 13 (ప్రభాతవార్త)

మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డుకు చెందిన పెద్దబావిగూడెం కాలనీలోని జి. పావనికి మంజూరు అయిన రూ. 2.50 లక్షల ఎల్‌వోసి చెక్కును మంగళవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య లబ్ధిదారురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ పేదలకు మెరుగైన సేవలు అందించడం కోసం ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందన్నారు.

# నీరు లీకేజి, కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలి

చిట్యాల రూరల్, జూన్ 13 (ప్రభాతవార్త)



చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలోని రాచకాలువ నుండి వేసిన మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలిపోవడం వలన అందులోని మంచి నీరు వృధాగా పోవడంతో పాటు రాచకాలువలోని మురుగు నీరు ఈ పైప్‌లైనులో కలుస్తున్నాయని, ఈ నీటిని తాగిన ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని ఆ గ్రామ ఎంపిటిసి, ఎంపిటిసిల ఫోరం జిల్లా ఉపాధ్యక్షురాలు దేశబోయిన స్వరూప నర్సింహ ఆవేదన వ్యక్తం చేశారు. గత కొంత కాలంగా అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించ లేదని వాపోయారు. మంగళవారం మిషన్ భగీరథ ఏఈని కలిసి సమస్యను తెలిపారు. నీరు కలుషితం కాకుండా వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఏఈ రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని చెప్పినట్లు ఆమె తెలిపారు. నీరు లీకేజ్ అయి కలుషితం కాకుండా మరమ్మత్తులు చేపట్టకపోతే కాలనీవాసులతో పాటు గ్రామస్తులను సమీకరించి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోలి సాయికిరణ్, కూరాకుల బాలు, ఆరూరి పవన్, అంతటి ఆదిప్రకాష్, ప్రణయ్, బొద్దుపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

చిట్యాల రూరల్, జూన్ 13 (ప్రభాతవార్త)



మండల పరిధిలోని వెలిమినేడు గ్రామంలోని 6వ వార్డుకు చెందిన ఆరూరి జంగయ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా నాయకురాలు అంతటి పారిజాత నర్సింహాగౌడ్ మంగళవారం ఆ గ్రామంలోని జంగయ్య నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం రూ. 5 వేల నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు కాటం సత్తయ్య, దేవస్థానం మాజీ చైర్మన్ గోలి గణేష్, అంతటి రాజు, గోలి మహేష్, అంశాల శ్రవణ్, సుర్కంటి శంకర్‌రెడ్డి, వీరమల్ల మల్లేష్, కంచుకొమ్ముల శ్రీను, ఎల్లంల లక్ష్మయ్య, కూరాకుల సుధీర్, గుండెపూరి చంద్రయ్య, ఆరూరి నర్సింహ, కంచుకొమ్ముల శివ, చిరగోని శ్రీశైలం, ఆరూరి శివ, బైకాని స్వామి, వడ్డేపల్లి ఉపేందర్ పాల్గొన్నారు.

# ఘనంగా బడుగుల జన్మదిన వేడుకలు

చిట్యాల, జూన్ 13 (ప్రభాతవార్త)



పట్టణ కేంద్రంలో కనకదుర్గ దేవాలయ సెంటర్‌లో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్ జన్మదిన వేడుకలను బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు స్థానిక కనకదుర్గ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, గుండెబోయిన సైదులు, ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, నాయకులు సాగర్ల గోవర్దన్, జిట్టా బొందయ్య, జగిని భిక్షంరెడ్డి, శీలా సత్యనారాయణ, జిట్ట చంద్రకాంత్, బొబ్బల రామ్‌రెడ్డి, జయారపు శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్చరిక బోర్డుల ఏర్పాటుకై వినతి

చిట్యాల, జూన్ 13 (ప్రభాతవార్త)



మండలంలోని వట్టిమర్తి స్టేజి వద్ద జాతీయ రహదారిపై హెచ్చరిక బోర్డులు, స్టాపర్లు, ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా యువజన సంఘాల సమైక్య ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ స్థానిక ఎస్ఐకు వినతిపత్రం అందజేశారు. మంగళవారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. వట్టిమర్తి జాతీయ రహదారిపై స్టేజి ఉన్నట్లుగా ఎలాంటి హెచ్చరిక బోర్డులు, స్టాపర్లు లేకపోవడంతో పలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ఎస్ఐకు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు దూదిగామ ప్రభాకర్, బోయిని మహేష్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# మహిళల సంక్షేమానికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన కేసిఆర్

భువనగిరి, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని ఏకే ప్యాలెస్‌లో భువనగిరి నియోజకవర్గ మహిళ సంక్షేమ దినోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ .. ముఖ్యమంత్రి కేసిఆర్ తీసుకున్న మహిళ సంక్షేమ పథకాల కారణంగా నేడు మహిళ ఆర్థికాభివృద్ధిలోన ముందు వరుసలో ఉండి దేశంలోనే తెలంగాణ రోల్ మోడల్‌గా నిలిచిందని అన్నారు. గత 9 సంవత్సరాలలో ముఖ్యమంత్రి దార్శనిక నాయకత్వంలో రాష్ట్రంలో ఆరోగ్యలక్ష్మీ, కేసిఆర్ కిట్, కేసిఆర్ న్యూట్రిషన్ కిట్, ఆసరా ఫించన్‌లు, కళ్యాణలక్ష్మీ, షీ టీమ్స్ వంటి అనేక కార్యక్రమాలు మహిళల సంక్షేమం కోసం అమలు చేయడం ద్వారా మహిళా సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే మార్గదర్శిగా నిలిచిందని అన్నారు. మహిళల అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని, మహిళలకు నీళ్ళ కష్టాలు తొలగించిన నాయకుడు అని ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా మంచినీటిని అందిస్తున్నారని, గోదావరి నీళ్ళు మన ఇంటికి వస్తాయని మనం కలలో కూడా అనుకోలేదని, అసాధ్యాన్ని సుసాధ్యం చేశారని అన్నారు. కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్, పథకాలతో ఆడపిల్లల పెళ్ళిళ్ళకు తల్లిదండ్రులలో మనోధైర్యం కల్పించారని, ముఖ్యంగా తల్లుల కష్టం





తెలిసిన గొప్ప వ్యక్తి ముఖ్యమంత్రి అని, ఇది చాలా గొప్ప పథకమని అన్నారు. ముఖ్యమంత్రి దర్శనీకత వలన ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ డెలివరీలు పెరిగాయని, గర్భిణీ స్త్రీలకు రూ.12 వేల ఆర్థిక సహాయంతో పాటు కేసిఆర్ కిట్ అందజేసి మాతా శిశు సంరక్షణకు కట్టుబడ్డారని అన్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాత, పిల్లలు, స్త్రీలలో పోషకాహారం లోపం, రక్తహీనతను పరిష్కరించడానికి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అమలు చేయబడే సమగ్ర అనుబంధ పోషకాహార కార్యక్రమం ఆరోగ్యలక్ష్మీని ప్రారంభించి గర్భిణీ స్త్రీలు, బాలింతలకు నాణ్యమైన బలవర్ధకమైన భోజనం అందించబడుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ అమరేందర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అమరేందర్‌గౌడ్, ఎంపీపీలు నరాల నిర్మల, ప్రభాకర్‌గౌడ్, ప్రణీత పింగళ్‌రెడ్డి, జడ్పీటీసీలు బీరు మల్లయ్య, పుష్పలత, పోచంపల్లి మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి, మహిళా సమాఖ్యాల ప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళాభివృద్ధికి, శిశు సంక్షేమానికి తీసుకుంటున్న కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ ఈడీ శ్యాంసుందర్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సీడీపీవో స్వరాజ్యం, జిల్లా యువజన సంక్షేమ అధికారి ధనుంజయ, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా లింగయ్యయాదవ్ జన్మదిన వేడుకలు

మిర్యాలగూడ క్రైం, జూన్ 13 (ప్రభాతవార్త)

రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్ జన్మదిన వేడుకలు మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. చేసి ప్రజాప్రతి నిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన



విజయసింహారెడ్డి, మున్సిపల్‌వైస్‌చైర్మన్‌కుర్రా కోటేశ్వర్‌రావు( విష్ణు), చిట్టిబాబునాయక్, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, గుడిపాటి సైదులుబాబు, దారం మల్లేష్‌యాదవ్, కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, మారం శ్రీనివాస్, న్యాయవాదులు బట్టు వెంకట్‌యాదవ్, ఎల్లయ్యయాదవ్‌తో పాటు ఎర్రయ్యయాదవ్, భిక్షంయాదవ్, మహేష్‌యాదవ్, దినేష్, నాగేంద్రచారి, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఆర్‌ఎస్ పట్టణ అధికారప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ లింగయ్యయాదవ్ అందరివాడని, ఎంత ఎదిగినా ఒదిగి ఉండే స్వభావం కలగ వారని పార్టీ పరంగా ఏ పనిచేసినా తనదైన ప్రత్యేకశైలిలో ఎన్నో కార్యక్రమాలు చేస్తూ భావితరాలకు ఆదర్శంగా నిలిచారన్నారు.

# త్రిదండా చిన్నజీయర్‌స్వామి ఆధ్వర్యంలో తిరుమల నాద పురాణ నిర్మాణ గుడి ప్రారంభం

## -కలియుగ దైవంగా ప్రసిద్ధి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి

ప్రభాతవార్త , బొమ్మలరామారం ::

మండలంలోని చీకటి మామిడి గ్రామ శివారులో ఉన్న పురాతన శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం తిరుమల్ నాథగా ప్రసిద్ధి గుడి పురాణం జాఫర్ యుగంలో కొంతమంది వణులు శ్రీమన్నారాయణ గురించి చీకమాటి గ్రామ పరిసరాల్లో ఉన్న దోపు గొట్టల్లో ఘోర తపస్సు చేశారు. కొన్ని సంవత్సరాల తరువాత వారి తపస్సుకు మెచ్చిన శ్రీహరి ప్రత్యక్షమైన అప్పుడా ఆ మహర్చండ్ స్వామి వారిని పక్కనే నది ఒడ్డున స్వామివారి దిగక్షేత్రం కావాలని కోరుకున్నారు. వారి కోరిక ప్రకారం ఒక రోజు చిన్న బాలుడుగా ఉన్న పశువుల కాపరి దర్శనం ఇచ్చి ప్రస్తుతం గర్భాలను చోటుకు వెళ్ళి మాయమైనాడట. వెంటనే పెద్ద శబ్ధం వచ్చిందట. పశువుల కాపరి బాలుని దివ్య స్వరూపం చూసి వెతుకుతూ వెళ్ళాడు కానీ దట్టమైన అడవి ప్రాంతంలో కావడంతో ఒక్కడే వెతకలేక ఊర్లోకి వెళ్ళి విషయం వారందరూ కాకడాలు వెలిగించి గాలించగా ఒకచోట పెద్ద గుండును బాలు అంత పరిమాణం గల స్వామి వారి వెలికి తీసిన విగ్రహం కనిపించింది. ఆచార్యులు పురోహితులు, పండిఉలు స్వయంభు అయిన స్వామివారిని కలియుగ ప్రత్యక్షదైవంగా శ్రీవెంకటేశ్వర స్వామిగా తిరుమల నాథుని గుర్తించి నిత్యపూజలు చేస్తూ ప్రతి సంవత్సరం పాల్గొన్నారు. ప్రతి ఉగాది పండగ వరకు కళ్యాణం, గరుధ సేవ హనుమంత సేవ దివ్య రామన రథోత్సవం తామ్రపర్ని నదిలో నదిలో చక్రవర్తి సేవలు చేస్తూ వస్తున్నారు. ఇలా గుడి పురాణం మొదలై చీకటి మామిడి ఆచార్యులు, కాందూరి వంశస్తులు రంగాచార్యులు రాఘువాచార్యులు తిరుమలాచార్యులు స్వామివారిని వంశపారేపంగా సేవిస్తూ వస్తున్నారు. వీరిలో శ్రీశ్రీశ్రీ సద్గురు అవధూత చీకటివాడు రాఘవాచార్యులు సాక్షాత్తు భగవత్ స్వరూపులు. పువ్వుపుట్టగానే పరిమిళించిందన్న అన్నచందంగా వీరు చిన్నతనంలోనే భారతం, మహాభాగవతం రామాయణం కావ్యాలను చదివి అందులోని సారాంశాన్ని గ్రహించి నల్గొండ జిల్లాలోని కాక హైద్రాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలో తమ రసారమ్మమైన హరికథ గానంతో ఎంతోమంది శిష్యులుగా





చేసుకున్నారు. వారి కుటుంబ సభ్యుల నేటి తిరుమల నాధ స్వామికి సేవలు చేస్తూ ఉన్నారు.

### -యాదగిరిగుట్ట ప్రారంభానికి రాని చిన్నజీయర్‌స్వామి తిరుమలగుడి ప్రారంభం రావడం విశేషం

చిన్న జీయర్‌స్వామి యాదగిరిగుట్ట ఆలయ పునఃనిర్మాణ ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానం మేరకు యాదగిరిగుట్ట ప్రారంభోత్సవానికి రాని చిన్నజీయర్‌స్వామి తిరుమల కార్యక్రమానికి హాజరుకావడం ఎంతో విశేషం. దీంతో మండల ప్రజలలో ఆసక్తి నెలకొంది. అదే నియోజకవర్గంలోని చీకమాడి గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీతిరుమల గుడి ప్రారంభోత్సవానికి చిన్నజీయర్‌స్వామి ఒకరోజుగా ముందుగా వచ్చి ఆలయ ప్రాంతంలో ఒక రోజు విశ్రాంతి తీసుకుని, మరుసటి రోజు స్వామి వారి గుడి



ప్రారంభానికి ఆయన చేతులమీదుగా వేద పండితుల మధ్య ప్రారంభోత్సవం ఆయన హాజరవ్వడంతో నియోజకవర్గ నాయకులు రాష్ట్రంలోని నాయకులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఎంతో విశేషం ఉన్న శ్రీతిరుమల ఆలయానికి చిన్నజీయర్‌స్వామి రావడంతో ఆయన భక్తులు, ఆలయ విశేషాలు తెలుసుకుంటున్నారు. నేడు జరిగే కార్యక్రమానికి వేలసంఖ్యలో భక్తులు వస్తారని ఆలయ కమిటీ అంచనా వేసింది.

# అరెస్ట్ చేసిన వారిలో రైతులు ఎవరూ లేరు

## -డీసీపీ రాజేష్ చందర్

భువనగిరి ప్రభాతవార్త:

రాయగిరి రింగ్ రోడ్డు ఆందోళన కార్యక్రమంలో అరెస్ట్ అయిన వారిలో రైతులు ఎవరూ లేరని అందరూ బయట వారేనని యాదాద్రి భువనగిరి డిసిపి రాజేష్ చందర్ మీడియా సమావేశంలో వెల్లడించారు. సహజంగా నేరస్తుల ప్రవర్తన బట్టి వారిని ఎంత బందోబస్తు నడుమ తీసుకు వెళ్లాల్సి వస్తుందో నిర్ణయించబడుతుందని, నల్లగొండ జైలు నుండి భువనగిరి కోర్టుకు తీసుకువచ్చిన నలుగురు గతంలో అరెస్టు సమయంలోనే పోలీసులను తోయడం, పోలీసు వాహనాన్ని ధ్వంసం చేయడం, కలెక్టర్ ఆఫీసులోకి వెళ్లి నిప్పు పెట్టి ధ్వంసం చేయడం వలన వీరిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. అరెస్టు అయిన వారిలో రైతులు ఎవరూ లేరు. అందులో జమ్మాపూర్ మత్రేస్స్ కంపెనీలో పని చేసే వ్యక్తికి మాత్రం 20 గుంటల భూమిని రిమయల్‌ఎస్టేట్ కోసం ఒక ఆరుగురితో కలిసి కొనడం జరిగిందని అన్నారు. ఆ 20 గుంటలో కొంత పోతున్నది. మాకు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని, వీరిని కోర్టుకు తీసుకువచ్చే క్రమంలో పోలీసు యొక్క రెగ్యులర్ ప్రోటోకాల్ భాగంగానే వీరిని తీసుకొచ్చామని, కోర్టుకు తీసుకొచ్చే




సమయంలో ఎస్కార్ట్ పార్టీని కూడా ఇబ్బంది పెట్టినట్టు తెలిసిందని, అయినప్పటికి మీడియాలో వస్తున్నా అబ్యంతరాలను దృష్టిలో ఉంచుకుని బందోబస్తులో ఉన్న పోలీసు ఇంచార్జుపై క్రమశిక్షణ చర్య తీసుకోవడం జరిగిందని డీసీపీ తెలిపారు.

# మహిళా సంక్షేమ దినం కాదు... సంక్షోభ దినం

## - టిఎల్‌పి రాష్ట్ర అధ్యక్షులు గొర్రె రమేష్

గోదావరిఖని, ప్రభాతవార్త.

మహిళల కోసం తెలంగాణ ప్రభుత్వం ఏం చేసిందని మహిళా సంక్షేమ దినం నిర్వహిస్తుందని, ఇది మహిళా సంక్షేమ దినం కాదు... సంక్షోభ దనిమని టిఎల్‌పి రాష్ట్ర అధ్యక్షులు గొర్రె రమేష్ అన్నారు. టిఎల్‌పి ఆధ్వర్యంలో గోదావరిఖని కోర్టు పక్కన తెలంగాణ పోరాట వీర వనిత చాకలి అయిలమ్మ విగ్రహం వద్ద ఆయన పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో సగభాగం ఉన్న మహిళలకు, తెలంగాణ రాష్ట్ర సాధనలో రోడ్లెక్కి వంట వార్పు చేసి తెలంగాణ మహిళలకు కెసిఆర్ తీవ్రమైన ద్రోహం చేశారని అన్నారు. తెలంగాణ మంత్రి వర్గంలో మహిళల జనాభా ప్రాతిపదిక మీద 6గురికి మంత్రి పదవులు ఇవ్వాలి కానీ ఇద్దరికే ఇచ్చి ద్రోహం చేశాడని చెప్పారు. దళిత మహిళ రాష్ట్రపతిగా పోటీ చేస్తే ఆమెకు మద్ధతు ఇవ్వలేదని, దళిత మహిళలకు మూడు ఎకరాల భూమి ఇస్తానని ఇవ్వలేదని అన్నారు. మహిళలను పారిశ్రామిక వేత్తలను చేస్తామని చెప్పి ఒక్కరిని కూడా ఇప్పటి వరకు చేయలేదని అన్నారు. రనకార్యక్రమంలో నాయకులు భాజా వెంకటేష్, కన్నం భాను చందర్, చెరుకు పైడి, జి.అఖిల్ వర్మ, ఎన్.మోహన్ రెడ్డి, కుమారస్వామి, కిషోర్ నాయక్, జక్కం కవిత, పొన్నం రజిత, ఫాతిమా, రాగం సునీత, పెండ్లి కుమారి, అలగం రజిత, సుగుణ, ఈ.లక్ష్మి, ఎం.రాజేశ్వరీ, నూనె కనకలక్ష్మి తదితరులున్నారు.



# పాఠశాల వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికేట్ తప్పనిసరి

## -ప్రమాదాలు జరిగితే డ్రైవర్లు, యాజమాన్యంపై కేసులు నమోదు

## -మెట్‌పల్లి డిఎస్పి రవీంధర్‌రెడ్డి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

విద్యార్థులను పాఠశాలకు తీసువచ్చే సమయంలో తిరిగి ఇంటికి చేర్చే సమయంలో ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులు ప్రయాణం కొరకు ఉపయోగించే వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికేట్ తప్పనిసరిగా తీసుకోవాలని, సర్టిఫికేట్ లేని వాహనాల వలన ప్రమాదాలు జరిగితే డ్రైవర్లు, యాజమాన్యంపై కేసులు నమోదు చేయబడునని మెట్‌పల్లి డిఎస్పి రవీంధర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణం లోని కీర్తి ఫంక్షన్ హాల్‌లో మెట్‌పల్లి పోలీస్ ఆధ్వర్యంలో విద్యా సంస్థల డ్రైవర్లకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ మేరకు డిఎస్పి మాట్లాడుతూ ప్రభుత్వా ఆదేశాల మేరకు తెలంగాణ లో పాఠశాలలు ప్రారంభమైన సంద ర్భంగా స్కూల్ బస్సుకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డ్రైవర్లకు రోడ్ సెఫ్టీపై అవగాహన కల్పించారు. స్కూల్ బస్సులకి సంబంధించి అన్ని వాహన పత్రాలు కల్గి ఉండాలని బస్సు సరైన కండిషన్‌లో ఉందో లేదో ముందో జాగ్రత్తపడాలని, వర్షాకాలంలో డ్రైవర్ అప్రమత్తంగా లేకపోతే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్కూల్ బస్సుల్లో చిన్న పిల్లలే ప్రయాణిస్తారాని చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు. స్కూల్ వాహనాలకు ఎలాంటి చిన్న ప్రమాదం జరిగిన సంబంధిత డ్రైవర్లు, యాజామాన్యంపై కఠినంగా చర్యలు తీసుకొబడునని తెలిపారు. పిల్లలని స్కూల్‌కి తీసుకుని వచ్చేటప్పుడు, ఇంటికి తీసుకుని వెళ్ళే క్రమంలో బస్సు హెల్పర్ వెనుక,ముందు చూసుకున్న తరువాతనే వారిని బస్సు నుండి దింపాలని, పిల్లలు రోడ్డు దాటవలసి వస్తే హెల్పర్ తప్పక దాటించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనం నడపాలని, నిబంధనలు పాటించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, డివిజన్ నిబంధనలు పాటించని స్కూల్ బస్సులపై పోలీస్, ఆర్టీఎ ఆధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ సీజ్ చేస్తామని తెలిపారు. అనంతరం డా. అంజిత్ సిపిఆర్‌పై అవగాహన కల్పించి ప్రథమ చికిత్స ఎలా అందించాలనే అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి సిఐ లక్ష్మినారాయణ, ఎస్సైలు శ్యామ్‌రాజ్, మన్మధరావు, ఇబ్రహీం పట్నం ఎస్సై ఉమాసాగర్, మల్లాపూర్ ఎస్సై నవీన్, మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ రంజిత్, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

# తూతూ మంత్రంగా మండల పరిషత్ సర్వసభ్య సమావేశం



నేరేడుచర్లటౌన్(రూరల్) జూన్ 13 ప్రభాతవార్త : నేరేడుచర్ల మండల పరిషత్ సమావేశాలు తూతూ మంత్రంగా జరుగుతున్నాయి. నేరేడుచర్ల మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఎంపిపి లక్కమళ్ల జ్యోతిభిక్షం అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. గత సమాశాలకు అధికారులు డుమ్మా కొడుతుంటే నేడు జరిగిన సమావేశానికి గ్రామాలలో సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నించాల్సి న సర్ పంచ్‌లు, ఎంపిటిసిలు గైర్హాజరయా ్యరు. 90 రోజులకు ఒకసారి జరిగే సమావేశానికి సైతం ప్రజా ప్రతినిధులు సమయం కేటాయించలేక పోవడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో 7మంది ఎంపిటిసిలు, ఒక కోఆప్షన్ సభ్యుడు ఉండగా పెంచికల్‌దిన్నె ఎంపిటిసి ఎల్లబోయిన లింగయ్య, సోమారం ఎంపిటిసి మధురవాణి, ఎంపిపి లకుమళ్ల జ్యోతి, వైస్ ఎంపిపి తాళ్లూరి లక్ష్మీనారాయణలతో కలుపుకొని 4గురు హాజరు కాగా, 17మంది సర్పంచ్‌లకుగాను పెంచికల్‌దిన్నె సర ్పంచ్ సుంకర వాణి శ్రీరామ్మూర్తి, కందులవారిగూడెం స ర్పంచ్ వేమూరి ప్రియాంక, దాచారం సుశీల, కల్లూరు సర్పంచ్ పల్లెపంగ నాగరాజుతో కలుపుకొని 4 గ్రామాల సర్పంచ్‌లు మాత్రమే హాజరయా ్యరు. ఇలా ఉండగా అతికష్టంపై కోరం పూర్తికావడంతో ఎంపిపి లకుమళ్ల జ్యోతిభిక్షం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశానికి హాజరైన అధికారులు వారివారి శాఖల ప్రగతి నివేదికలు వినిపించారు.

**డుమ్మా కొట్టిన ఎంపిటిసిలు, సర్పంచ్‌లు**
**నలుగురు ఎంపిటిసిలు, నలుగురు సర్పంచ్‌లు మాత్రమే హాజరు**
**ఖాళీగా దర్శనమిచ్చిన కుర్చీలు**

ఎన్ఎస్‌పిశాఖ అధికారి వంతురాగానే గ్రామాలలోని చెరువులలో మట్టిని రైతులు రైతులు తమ వ్యవసాయ క్షేత్రాలలోకి తరలిస్తుండగా అధికారులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు అడ్డగిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నా యని వైస్ ఎంపిపి తాళ్లూ రి లక్ష్మినా రాయణ దృష్టికి తీసుకు వచ్చారు. చెరువులో పేరుకుపోయిన పూడికలు ఈ విధంగానైనా తొలగిపోయి నీటి నిల్వలు పెరిగే అవకాశం ఉన్నందున వీరిపై ఆంక్షలు తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు తీర్మానం చేయాలని ప్రతిపాదించగా పెంచికల్‌దిన్నె ఎంపిటిసి ఎల్లబోయిన లింగయ్య బలపరిచారు. ఈ సమావేశంలో జడ్‌పిటిసి రాపోలు నర ్సయ్య, ఎంపిడివో శంకరయ్య, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



# కేంద్ర హోం మంత్రి అమిత్‌షా సభను విజయవంతం చేయాలి



సూర్యాపేట రూరల్, జూన్ 13 ప్రభాతవార్త : ఈ నెల 15న ఖమ్మంలో జరిగే బిజెపి బహిరంగ సభకు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక శుభమస్తు బాంకెట్ హాల్‌లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మం బిజెపి బహిరంగ సభకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. ప్రధాని మంత్రి మోదీ తొమ్మిదేళ్ల సంక్షేమ పాలనపై ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించాలన్న ఉద్దేశ్యంతో ప్రతి పార్లమెంట్ సెక్టార్ వారీగా ప్రవాస్ యోజన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. మెజార్టీ ప్రజల కోరిక మేరకు హిందూ సమాజం అయోధ్య భవ్య రామమందిర నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. దేశంలో రెండు జెండాలు, అజెండాలు ఉండొద్దన్న లక్ష్యంతో ఆర్టికల్ 370 తీసుకువచ్చి కాశ్మీర్‌లో శాంతిభద్రతలు నెలకొల్పడంతో పాటు టూరిజం ప్లేస్‌గా అభివృద్ధి చేసిన ఘనత పీఎం మోదీకే దక్కిందన్నారు. గ్రామాల్లో బిజెపికి ఆదరణ పెరుగుతుందని కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులం దరికీ అందుతున్నాయన్నారు. రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల్లో బిజెపి అధికారాన్ని హస్తగతం చేసుకుంటుందన్నారు. ఖమ్మంలో జరిగే బిజెపి సభ ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నందున పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గ స్థాయి బిజెపి నాయకులు, వివిధ మోర్చాల బాధ్యులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**భారీగా తరలివచ్చిన మహిళలు**
**కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎంపి బడుగుల, ఎమ్మెల్యే చిరుమర్తి**



కట్టంగూర్, జూన్ 13 ప్రభాతవార్త : మహిళా సంక్షేమానికి దేశంలో మరే ఇతర రాష్ట్రం ప్రవేశపెట్టని విప్లవాత్మక పథకాలను,కార్యక్రమాలను తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్నదని నల్లగొండ జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు.దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మహిళా సంక్షేమ దినోత్స వ సంబరాలను మంగళవారం మండలకేంద్రంలోని ఎంఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో భారీ ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న మహిళా లోకం పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈకార్యక్రమానికి జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ బండా మట్లాడుతూ మహిళల ఆరోగ్య పరిరక్షణకు, భద్రతకు, వారు అన్ని రంగాలలో రాణించేందుకు ప్రత్యేక ప్రోత్సాహాన్ని అందిస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమన్నారు. నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి ఆడబిడ్డల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని దశాబ్ది కాలంలో సుపరిపాలనలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ మహిళా సంక్షేమానికి కొండంత భరోసాను కల్పించిందన్నారు. అమ్మాయి పుట్టగానే కేసీఆర్ కిట్ పథకంతో మొదలుకొని పెండ్లికి ఆర్థిక సాయాన్ని అందిస్తూ అనుక్షణం రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే చిరుమర్తి పేర్కొన్నారు. ఈకార్యక్రమానికి పెద్ద ఎత్తున ఆరు మండలాల అంగన్వాడి సిబ్బంది వివిధ శాఖలకు చెందిన మహిళలు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ప్రముఖులు పాల్గొన్నారు. రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్ మాట్లాడుతూ మహిళల ఆరోగ్య పరిరక్షణకు, భద్రతకు, వారు అన్ని రంగాలలో రాణించేందుకు ప్రత్యేక ప్రోత్సాహాన్ని అందిస్తున్న ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వమన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డితోపాటు ప్రజాప్రతినిధులు ఉత్తమ మహిళ ఉద్యోగులను, మహిళ ప్రజాప్రతినిధులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి, స్వయం సహాయక మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలను, కళ్యాణలక్ష్మి, షాదీ ముభారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపిపిలు జెల్లా ముత్తిలింగయ్య, సూదిని నరేందర్‌రెడ్డి, జడ్పీటిసిలు తరాల బలరామ్, మాద ధనలక్ష్మినగేష్‌గౌడ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహా, డిపిఎం మోహన్‌రెడ్డి,ఎంపిడిఓ పోరెండ్ల సునీత, మండల తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి,ఎస్ఐ దూది రాజు,బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్ష, కార్యద ర్శులు ఊట్కూరి ఏడుకొండలు,వడ్డె సైదిరెడ్డిలతోపాటు నియోజక వర్గంలోని ఎంపిపిలు, జడ్పీటిసిలు, ప్రజాప్రతినిధులు, మహిళాధికారులు పాల్గొన్నారు.







## మంత్రి జగదీశ్వర్‌రెడ్డిపై
# భట్టి విక్రమార్క ఫైర్



గుర్రంపోడ్, జూన్13, ప్రభాతవార్త: పీపుల్ మార్చ్ పాదయాత్ర సందర్భంగా గుర్రంపోడ్ మండలంలోని పలు గ్రామాల ద్వారా నడుచుకుంటూ వెళుతూ గ్రామ ప్రజల కష్టాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బట్టి విక్రమార్క మాట్లాడుతూ పీపుల్ మార్చ్ పాదయాత్ర కాంగ్రెస్ పార్టీ కోసం చేయడం లేదని యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం చేస్తుందన్నారు. దశాబ్ది ఉత్సవాలు చేసుకోవాలని మంత్రి జగదీశ్వర్‌రెడ్డి చెబుతున్నాడని ప్రతి గ్రామ పంచాయితీకి ఇరవై వేలు ఇస్తానని చెబుతున్న మంత్రి ఏ ఒక్క కాల్వకు పూడిక తీశారు సమాధానం చెప్పాలని బట్టివిక్రమార్క మంత్రి జగదీశ్వర్‌రెడ్డి పైన్ ఫైరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ గ్రామానికి సంబంధించిన ప్రజా ప్రతినిధులు మరియు కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా పాదయాత్రలో పాల్గొన్నారు.